

భేల్‌లో నామినేషన్ల దాఖలు

నవతెలంగాణ-రామచంద్రాపురం: ఈనెల 12న జరిగే భేల్ కార్మిక సంఘం ఎన్నికలకు శుక్రవారం వివిధ కార్మిక సంఘాలు నామినేషన్లు దాఖలు చేశాయి. హైదరాబా దులోని ఆర్ఎంసీ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులుకు వివిధ సంఘాలు నాయకులు తమ నామినేషన్ పత్రాలను అందజేశారు. సీఐటీయూ కార్మిక సంఘం తరఫున నాయకులు పెంటయ్య, శ్రీనివాస్, వీరన్‌రావ్, నాగుల్ బాషా, కుమార స్వామి, సతీశ్ బాబు, ప్రభాకర్ నామినేషన్ పత్రాలను అందజేశారు. ఐఎన్‌టియుసి కార్మిక సంఘం తరఫున నాయకులు స్వామి, కొండారెడ్డి, సత్తిరెడ్డి తదితరులు నామినేషన్ పత్రాలను అందజేశారు. భేల్ అభ్యుదయ వర్కర్స్ అండ్ స్టాఫ్ యూనియన్ తరఫున నాయకులు సునీల్ తన అనుచరులతో కలిసి నామినేషన్ పత్రాలను అందజేశారు. బీయూఈటీయూసీ కార్మిక సంఘం తరఫున శ్రీనివాస్, మోహన్ తదితరులు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. మిగతా సంఘాలు సైతం తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. మొత్తం 9 కార్మిక సంఘాలు నామినేషన్లు వేయగా 2 నామినేషన్లు విత్ డ్రా చేసుకోగా రంగంలో 7 సంఘాలు పోటీ పడనున్నాయి. రిటర్నింగ్ అధికారులు బరిలో నిల్చున్న కార్మిక సంఘాలకు ఎన్నికల గుర్తులను కేటాయించాయి. ఇక రేపటినుండి రంగంలో నిలిచిన కార్మిక సంఘాల నాయకులు తమ గుర్తులతో ప్రచారాన్ని ముమ్మరం చేయనున్నారు.

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట



1

నవతెలంగాణ

శనివారం 5 ఆగస్టు 2023

మద్యం దుకాణాల రిజర్వేషన్లు ఖరారు

- ఉమ్మడి మెదక్ జిల్లాలో 243 దుకాణాలు
- ఎన్నికల వేళ టెండర్లకు తెగ పోటీ
- రిజర్వుడ్‌తో పాటు జనరల్ షాప్‌లకు టెండర్లు
- డ్యాక్యుమెంట్ల తయారీలో బిజీబిజీ





నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

మద్యం దుకాణాల కేటాయింపుకు సంబంధించిన రిజర్వేషన్లను ప్రకటించారు. మూడు జిల్లాల్లోని మొత్తం 243 షాపులకు గాను ఎక్సైజ్ శాఖ అధికారులు ఎస్సీ, ఎస్టీ, గీత కార్మికులకు రిజర్వేషన్లు కేటాయించారు. మిగతా జనరల్ దుకాణాలకు కూడా రిజర్వుడ్ వాళ్లు దరఖాస్తులు చేసుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం నుంచి టెండర్లు దాఖలు కానున్నాయి.

సంగారెడ్డి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో..

సంగారెడ్డి మున్సిపాలిటిలో హనుమాన్‌నగర్, రాంనగర్ షాప్-1 (జనరల్) షాప్-2 (జనరల్), హైసింగ్‌బోర్డు కాలనీ, పోతిరెడ్డిపల్లి చౌరస్తా షాప్-1 (జనరల్), షాప్-2 (జనరల్), షాప్-3 (జనరల్), షాప్-4 (జనరల్), బృందావన్‌కాలనీ, బుర్కాకాలనీ షాప్-1 (జనరల్), షాప్-2 (ఎస్సీ), షాప్-3 (జనరల్), షాప్-4 (జనరల్), కంది షాప్-1 (ఎస్సీ), కంది షాప్-2 (జనరల్), ఇస్మాల్‌ఖాన్‌పేట (జనరల్), సదాశివపేట మున్సిపాలిటీలో షాప్-1 (గౌడ్), షాప్-2 (జనరల్), షాప్-3 (గౌడ్), షాప్-4 (ఎస్సీ), షాప్-5 (ఎస్సీ), కొండాపూర్ షాప్-1 (జనరల్), షాప్-2 (జనరల్), మునిపల్లి (జనరల్), బుధేర (జనరల్), తాటిపల్లి (జనరల్), భారతినగర్, రామచంద్రాపురం జీహెచ్ఎంసీ షాప్-1 (ఎస్టీ), షాప్-2 (జనరల్), షాప్-3 (జనరల్), షాప్-4 (ఎస్సీ), షాప్-5 (జనరల్), షాప్-6 (జనరల్), పటాన్‌చెరు షాప్-1 (జనరల్), షాప్-2 (జనరల్), షాప్-3 (గౌడ్), షాప్-4 (జనరల్), షాప్-5 (జనరల్), ఇస్నాపూర్ షాప్-1 (జనరల్), షాప్ -2 (జనరల్), షాప్-3 (జనరల్), షాప్-4 (జనరల్), ఇంద్రేశం గ్రామం (జనరల్), అమీన్‌పూర్ మున్సిపాలిటీలో షాప్-1 (జనరల్), షాప్-2 (జనరల్), షాప్-3 (జనరల్), బొల్లారం మున్సిపాలిటీ షాప్-1 (జనరల్), షాప్-2 (గౌడ్), షాప్-3 (గౌడ్), తెల్లాపూర్ మున్సిపాలిటీలో షాప్-1 (జనరల్), షాప్-2 (జనరల్), షాప్-3 (జనరల్), బానూరు (ఎస్సీ), రుద్రారం (జనరల్), గుమ్మడిదల (ఎస్సీ), అన్నారం (జనరల్), బొంతపల్లి (జనరల్), సోలక్‌పల్లి (ఎస్సీ), జిన్నారం (జనరల్), గడ్డపోతారం (జనరల్) కు కేటాయించారు.

జహీరాబద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో...

జహీరాబాద్ మున్సిపాలిటీలో రాచన్నపేట చెక్‌పోస్ట్ ఏరియాలో షాప్-1 (ఎస్సీ), షాప్-2 (జనరల్), షాప్-3 (జనరల్), షాప్-4 (ఎస్సీ), బస్‌స్టాండ్ ఏరియా, క్రిష్టియన్ కాలనీలో షాప్-1 (జనరల్), షాప్-2 (జనరల్), షాప్-3 (జనరల్), షాప్-4 (జనరల్), షాప్-5 (గౌడ్), మొగుడంపల్లి షాప్-1 (జనరల్), షాప్-2 (జనరల్), కోహీర్ (ఎస్సీ), కవెలి ఎక్స్ రోడ్ (జనరల్), రాయికోడ్ షాప్-1 (జనరల్), షాప్-2 (జనరల్), ఝరాసంఘం షాప్-1 (ఎస్సీ), షాప్-2 (జనరల్), నారాయణఖేడ్ మున్సిపాలిటీలో షాప్-1 (జనరల్), షాప్-2 (జనరల్), షాప్-3 (జనరల్), షాప్-4 (జనరల్), నిజాంపేట్ (గౌడ్), సిర్గాపూర్ (జనరల్), తడ్కల్ (జనరల్), కరస్‌గుత్తి (జనరల్), మనూరు (జనరల్), మాసన్‌పల్లి (జనరల్), న్యాల్‌కల్ షాప్-1 (గౌడ్), షాప్-2 (జనరల్), జంగవార్ (జనరల్), అందోల్-జోగిపేట మున్సిపాలిటీలో షాప్-1 (ఎస్టీ), షాప్-2 (జనరల్), షాప్-3 (జనరల్), షాప్-4 (జనరల్), చౌటకూర్ (జనరల్), హత్నూర (జనరల్), శివంపేట (జనరల్), దౌల్తాబాద్ (ఎస్సీ), కాసాల (జనరల్), చింతల్‌చెర్వు (జనరల్), పుల్కల్ (జనరల్), సింగూరు (జనరల్), వట్‌పల్లి (జనరల్), మర్‌వెల్లి (జనరల్)కు కేటాయించారు.

మెదక్ జిల్లాలో...

మెదక్ మున్సిపాలిటీలో షాప్-1 (జనరల్), షాప్-2 (జనరల్), షాప్-3 (జనరల్), షాప్-4 (జనరల్), షాప్-5 (ఎస్సీ), శంకరంపేట ఎ షాప్-1 (జనరల్), షాప్-2 (జనరల్), అల్లాదుర్గ (జనరల్), మంబోజిపల్లి (గౌడ్), పాపన్నపేట (జనరల్), టేక్మాల్ (ఎస్సీ), పొడిచన్‌పల్లి షాప్-1 (ఎస్టీ), షాప్-2 (జనరల్), హవేలీఘన్‌పూర్ (జనరల్), పోతంశెట్టిపల్లి (ఎస్సీ), రంగంపేట (గౌడ్), రేగోడ్ (జనరల్), తూప్రాన్ మున్సిపాలిటీలో షాప్-1 (జనరల్), షాప్-2 (గౌడ్), షాప్-3 (జనరల్), షాప్-4 (జనరల్), షాప్-5 (జనరల్), నర్సాపూర్ మున్సిపాలిటీలో షాప్-1 (గౌడ్), షాప్-2 (గౌడ్), షాప్-3 (జనరల్), షాప్-4 (ఎస్సీ), కల్లకల్ షాప్-1 (జనరల్), షాప్-2 (గౌడ్), శివంపేట (జనరల్), కౌడిపల్లి షాప్-1 (జనరల్), షాప్-2 (జనరల్), దొంతి (జనరల్), జగ్గంపేట్ (ఎస్సీ), మనోహరబాద్ (జనరల్), రామాయంపేట్ షాప్-1 (ఎస్సీ), షాప్-2 (గౌడ్), షాప్-3 (జనరల్), చేగుంట షాప్-1 (జనరల్), షాప్-2 (జనరల్), యెల్దుర్తి షాప్-1 (జనరల్, యెల్దుర్తి షాప్-2 (గౌడ్), మాసాయిపేట్ (జనరల్), నిర్సింగ్ (జనరల్), వడియారం (గౌడ్), నిజాంపేట షాప్-1 (జనరల్), షాప్-2 (జనరల్), శంకరంపేట ఆర్ షాప్-1 (జనరల్), షాప్-2 (జనరల్), గవ్వలపల్లి (జనరల్)కు కేటాయించారు.

సిద్దిపేట జిల్లాలో...

సిద్దిపేట మున్సిపాలిటీలో లింగారెడ్డిపల్లి, బీసీ కాలనీ, టీడీ కాలనీ ఏరియాలో షాప్-1 (జనరల్), షాప్-2 (జనరల్), షాప్-3 (జనరల్), షాప్-4 (జనరల్), షాప్-5 (జనరల్), ఇందూరు కళాశాల, ప్రియదర్శిని కాలనీ, ప్రగతి నగర్ షాప్-1 (జనరల్), షాప్-2 (గౌడ్), షాప్-3 (జనరల్), ఎన్జీవో కాలనీ, సంతోష్‌నగర్, మోయిన్‌పూర్ షాప్-1 (జనరల్), షాప్-2 (జనరల్), షాప్-3 (ఎస్సీ), ఇందిరా నగర్, పద్మశాలి సంఘం షాప్-1 (జనరల్), షాప్-2 (జనరల్), పొన్నాల (జనరల్), ఇన్సాన్‌పల్లి (జనరల్), దుబ్బాక మున్సిపాలిటీలో షాప్-1 (గౌడ్), షాప్-2 (జనరల్), షాప్-3 (జనరల్), చిన్నకోడూరు షాప్-1 (జనరల్), షాప్-2 (జనరల్), జక్కపూర్ (జనరల్), రాఘవపూర్ షాప్-1 (జనరల్), షాప్-2 (జనరల్)కు కేటాయించారు.

గజ్వేల్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో...

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో తూప్రాన్‌రోడ్ షాప్-1 (జనరల్), షాప్-2 (గౌడ్), షాప్-3 (జనరల్), షాప్-4 (జనరల్), షాప్-5 (జనరల్), షాప్-6 (జనరల్), షాప్-7 (జనరల్), కోదండరాంపల్లి, ప్రజ్ఞాపూర్ ఎక్స్‌రోడ్ షాప్-1 (జనరల్), షాప్-2 (జనరల్), షాప్-3 (గౌడ్), షాప్-4 (గౌడ్), ముత్రాజ్‌పల్లి (జనరల్), జగదేవ్‌పూర్ షాప్-1 (జనరల్), షాప్-2 (జనరల్), షాప్ -3 (జనరల్), వర్గల్ షాప్-1 (ఎస్సీ), షాప్-2 (జనరల్), ములుగు (జనరల్), కొతూరు షాప్--1 (జనరల్), షాప్-2 (జనరల్), వంటిమామిడి షాప్-1 (జనరల్), షాప్-2 (జనరల్), వెలూరు (జనరల్), గౌరారం (గౌడ్), మర్కుక్ (జనరల్), హుస్నాబాద్ మున్సిపాలిటీలో షాప్-1 (జనరల్), షాప్-2 (గౌడ్), షాప్-3 (ఎస్సీ), షాప్-4 (ఎస్సీ), శనిగరం (జనరల్), బెజ్జంకి షాప్-1 (జనరల్) షాప్-2 (గౌడ్), నంగునూరు షాప్-1 (జనరల్), షాప్-2 (జనరల్), పలంకుల (జనరల్), పోతారం (జనరల్), అక్కన్నపేట షాప్-1 (ఎస్సీ), షాప్-2 (గౌడ్), రామవరం (జనరల్), చేర్యాల మున్సిపాలిటీలో షాప్-1 (జనరల్), షాప్-2 (ఎస్సీ), షాప్-3 (జనరల్), షాప్-4 (జనరల్), షాప్-5 (గౌడ్), షాప్-6 (జనరల్), కుకునూరుపల్లి షాప్-1 (గౌడ్), షాప్-2 (ఎస్సీ), దుద్దెడ షాప్-1 (జనరల్), షాప్-2 (గౌడ్), మద్దూరు షాప్-1 (జనరల్), షాప్-2 (జనరల్), దూల్‌మిట్ట షాప్-1 (జనరల్), షాప్-2 (ఎస్సీ) కొమురవెల్లి షాప్-1 (గౌడ్), షాప్-2 (జనరల్), మిరుదొడ్డి షాప్-1 (జనరల్), షాప్-2 (జనరల్), అక్కన్నపేట షాప్-1 (జనరల్), షాప్-2 (జనరల్), తొగుట (జనరల్), మెట్టు (జనరల్), రాయపోల్ (గౌడ్), అంకిరెడ్డిపల్లి ఎక్స్‌రోడ్ (జనరల్), దౌల్తాబాద్ షాప్-1 (గౌడ్), షాప్-2 (ఎస్సీ), దొమ్మాట (జనరల్)కు కేటాయించారు.

స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లపై కలెక్టర్ పరిశీలన



నవతెలంగాణ- దుబ్బాక

రానున్న శాసనసభ సాధారణ ఎన్నికలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో కరెంట్, వాటర్, సీటింగ్, ఇతర సౌకర్యాల కల్పన, ఈవీఎంలను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు కోసం అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలన్నారు. శుక్రవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ పట్ల ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న తీరును కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్), దుబ్బాక నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ అధికారి గరిమా అగర్వాల్ తో కలిసి పరిశీలించారు. అనంతరం పురపాలిక కేంద్రంలోని ఐవోసీ బిల్డింగ్, పురపాలిక పరిధిలోని లచ్చపేట మోడల్ స్కూల్‌ను సందర్శించారు. ఐవోసీ భవనంలోనే ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, దుబ్బాక తహసీల్దార్ జయంత్, మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, ఎంపీడీవో వేలేటి భాస్కర శర్మ, సీఐ మున్నూరు కృష్ణ, పంచాయతీరాజ్ ఏఈ రిజ్వాన్, ఎస్ఐ గంగరాజు, విద్యుత్ ఏడీఈ రాంబాబు, ఏఈ రామాంజనేయులు, డిప్యూటీ తహసీల్దార్లు సందీప్,రమేష్ బాబు, ఆర్ఐ నరసింహారెడ్డి,పలు శాఖల సిబ్బంది ఉన్నారు.

వరద బాధితులకు పునరావాసం కల్పించాలి



నవ తెలంగాణ -దుబ్బాక

రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలతో పలు జిల్లాల్లో వరదల వల్ల నష్టపోయిన బాధితులకు అండగా దుబ్బాకలో సీపీఎం విరాళాల 'సేకరణ' చేపట్టి అండగా నిలిచింది. శుక్రవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలో 'వరద బాధితుల కోసం విరాళాలు' సేకరిస్తున్నట్లు సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు ఎస్.నవీన తెలిపారు. వాణిజ్య, వర్తక, వ్యాపారస్తులు, ఉద్యోగులు, ఆర్థికంగా ఉన్నవారు మానవతా హృదయంతో వరద బాధితులకు తోచినంత సహాయం చేయాలని కోరారు. వరదలతో నష్టపోయిన బాధితులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ సాయం చేయడం లేదని మండిపడ్డారు. వరద ముంపునకు గురైన ప్రాంతాలను సీఎం కేసీఆర్ నేటికీ ఎందుకు సందర్శించలేదని ప్రశ్నించారు. రూ.500 కోట్లు ఏ మేరకు సరిపోతాయని,చాలా చోట్ల వ్యవసాయం, పశుసంపద, నివాస గృహాలు, కొంతమంది సర్వస్వం కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వరదలతో ఇండ్లు కోల్పోయిన వారికి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. సీపీఎం మండల కమిటీ నాయకులు ఎండి సాధిక్,బత్తుల రాజు, మల్లేశం, బండారి మహేష్, స్వామి, ప్రశాంత్ ఉన్నారు.

విద్యార్థులకు బ్యాగులు, క్రీడా సామగ్రి పంపిణీ




నవ తెలంగాణ మిరు దొడ్డి

మిరుదొడ్డి మండలం కాసులాబాద్ గ్రామంలో ఎర్త్ ప్రొడక్షన్ దత్తత పాఠశాల ఎంపిపిఎస్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రధాన ఉపాధ్యాయుడు వెంకట రెడ్డి అధ్యక్షతన ఎర్త్ ప్రొడక్షన్ ఆధ్వర్యంలో బ్యాగులు, క్రీడా సామగ్రి, టై, బెల్ట్, బ్యాడ్జ్, సంగీత సామగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమెరికా నుండి వచ్చిన ఎర్త్ ప్రొడక్షన్ సభ్యులు శ్రీమతి బండారి జ్యోతిర్మయి శ్రావణ్, కృషయ్, కడెంపల్లి విజయ్ కుమార్, నాగరత్న గార్లు పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాలరాజు మాట్లాడుతూ కాసులాబాద్ ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసకోవడం ఇక్కడి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఒక గొప్ప వరం అని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయుటకు చేస్తున్న కృషిని చూసి ఎంతో మంది సహకారం అందిస్తున్నారని, కావున ప్రభుత్వ విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సేవలను ఉపయోగించుకొని విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఉత్తమ ఉపాధ్యాయిని సాయి కృష్ణమూర్తి గారికి ప్రత్యేక అవార్డు అందించారు. ప్రొడక్షన్ ఫౌండేషన్ డైరెక్టర్ వెన్నెల, కో డైరెక్టర్స్ ముద్ర రాజు, ఆంజనేయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలోనే అన్ని వర్గాల అభ్యున్నతి

– డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి



నవతెలంగాణ కొండపాక

కాంగ్రెస్ పాలనలోనే అన్ని వర్గాల అభ్యున్నతి జరిగిందని డిసిసి అధ్యక్షుడు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే టి.నర్సారెడ్డి అన్నారు. కుకునూరుపల్లి మండలం మేదినిపూర్, హనుమాన్ నగర్ గ్రామాల్లో శుక్రవారం ఆత్మ గౌరవ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ కాలంలో చేపట్టిన పథకాలను, రాష్ట్రంలో అధికారంలోకి వస్తే చేయబోయే కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని ఆదరించి అధికారంలోకి తీసుకురావాలని కోరారు. పేద ప్రజల ఆకాంక్షలను నెరవేరస్తామన్నారు. బిఆర్ఎస్ పాలనలో ప్రజలు విరక్తి చెందారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఆంక్షా రెడ్డి, మండలాధ్యక్షుడు మండలాధ్యక్షుడు విరుపాక శ్రీనివాస్ రెడ్డి, నాయకులు రెడ్డమైన రవీందర్, నరసింహ చారి, వీరేశం పాల్గొన్నారు.

నేడు జిల్లా పరిషత్ కార్యాలయం ముందు ధర్నా

నవతెలంగాణ-నంగునూరు

రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎన్నో ఏళ్ళుగా పెండింగులో ఉన్న జడ్పీ జీపీఎఫ్ సమస్యల సాధన కోసం ఆదివారం సిద్దిపేట జిల్లా పరిషత్ కార్యాలయం ముందు సాయంత్రం నాలుగు గంటలకు తలపెట్టిన ధర్నాను జయప్రదం చేద్దామని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. కనకయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జడ్పీ జీపీఎఫ్ రుణాలు,పార్ట్ ఫైనల్స్ మంజూరు చేసిన డబ్బులు చెల్లింపులు కావడం లేదన్నారు. జీపీఎఫ్ ఖాతా నుండి మంజూరు అయినట్లు స్లిప్పులపై చూపిస్తున్నారని ఆరోపించారు. వ్యక్తిగత ఖాతాలలో డబ్బులు క్రెడిట్ కావడం లేదన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శులు ఎస్. కనకయ్య, సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు పొన్నమల్ల రాములు పాల్గొన్నారు.

రైతు రాజ్యమే ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ దుబ్బాక రూరల్

రైతు రాజ్యమే తెలంగాణ సర్కార్ ధ్యేయమని పద్మనాభునిపల్లి గ్రామ సర్పంచ్ పర్శ రాములు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మహేందర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పద్మనాభునిపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో రైతులకు లక్ష రూపాయల రుణమాఫీని హర్షిస్తు సీఎం, మంత్రి, ఎంపీ ల చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం పాటు పడుతూ అనేక పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. వచ్చే ఎన్నికల్లో దుబ్బాక బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ సోషల్ మీడియా అధ్యక్షుడు మండల పరమేష్, పార్టీ నాయకులు ముక్కపల్లి శ్రీనివాస్, కనకయ్య ,మండల శ్రీనివాస్, హరీష్, రమేష్, నరేష్,రైతులు బాలయ్య యాదయ్య, నర్సింలు, దర్శి సత్తయ్య, తదితరులు ఉన్నారు.

రెవెన్యూ డివిజన్ కోసం అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే పద్మ



నవతెలంగాణ - రామాయంపేట

రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి అసెంబ్లీలో కోరారు. ఎంతోకాలంగా రామయంపేట రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ ఉంది. వర్షాకాల అసెంబ్లీ సమావేశాల్లో శుక్రవారం ఎమ్మెల్యే పద్మ దేవేందర్‌రెడ్డి రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని సభ దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత రాష్ట్రంలో కొత్త జిల్లాలతో పాటు ఎన్నో రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు అయ్యాయని అన్నారు. రామాయపేట పరిసర ప్రాంతాలలో నూతనంగా ఏర్పడిన మండలాలను కలుపుతూ స్థానిక ప్రజల ఆకాంక్ష మేరకు రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలన్నారు. శాసనసభ వ్యవహారాల మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ రామాయపేట రెవిన్యూ డివిజన్ ఏర్పాటు విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని వెల్లడించారు.


సోషల్ మీడియాలో ఎమ్మెల్యే అసెంబ్లీ స్పీచ్ వీడియో హల్ చల్

ఎంతో కాలంగా రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ఉద్యమాలు జరిగాయి. ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో ప్రస్తావించిన వీడియో శుక్రవారం రామాయంపేట సోషల్ మీడియాలో హల్చల్ చేసింది. రామయంపేట రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ఎమ్మెల్యే అనుకూలంగా లేరని, రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయకుండా అడ్డుకుంటున్నారనే ఆరోపణలున్న నేపథ్యంలో అసెంబ్లీలో రామాయంపేట రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని, అసెంబ్లీలో ప్రస్తావించి తాను రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు వ్యతిరేకం కాదని నిరూపించుకునే ప్రయత్నం చేసినట్టయింది. అసెంబ్లీలో ఎమ్మెల్యే చేసిన స్పీచ్‌కు బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జోరుగా సోషల్ మీడియాలో ఆమె స్పీచ్‌ను ఫార్వర్డ్ చేస్తున్నారు.

9న కలెక్టరేట్ వద్ద.. 10న నియోజకవర్గాల్లో

కార్మిక వ్యతిరేక విధానాలపై మహాధర్నాలు


సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే రాజయ్య



నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 9న సంగారెడ్డి కలెక్టరేట్ వద్ద, 10న నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహించనున్నట్టు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే.రాజయ్య తెలిపారు. మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై 9, 10 తేదీల్లో దేశవ్యాప్తంగా మహాధర్నాలు చేస్తున్నారన్నారు. బొల్లారంలో సీఐటీయూ, హెచ్ఎంఎస్ వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు రాజయ్య హాజరై మాట్లాడారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే రాజయ్య కార్మిక వ్యతిరేక విధానాలను మోడీ ప్రభుత్వం విడనాడాలన్నారు. కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాన్ని రూ.26,000గా నిర్ణయించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. స్కీం వర్కర్లను పర్మనెంట్ చేయాలని, ప్రైవేటీకరణ విధానాలు ఉపసంహరించు కోవాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని, ఈజీఎస్ కు నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. కాగా రెండ్రోజుల పాటు జరిగే మహాధర్నాల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీపీఎల్ యూనియన్ నాయకులు మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్, టీబీడీసీ నాయకులు చంద్రశేఖర్, హర్ టెక్స్ యూనియన్ నాయకులు లాఖాన్, జీతు, మున్సిపల్ యూనియన్ నాయకులు సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవినీతి అధికారులను 48 గంటల్లోపు సస్పెండ్ చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

వికలాంగుల సంక్షేమ పథకాల్లో డబ్బుల వసూలుకు పాల్పడిన అవినీతి అధికారులను 48 గంటల్లోపు సస్పెండ్ చేయాలని ఎన్పీఆ ర్డీ(వికలాంగుల హక్కుల జాతీయ వేదిక) జిల్లా కార్యదర్శి ఎం.బసవరాజ్ డిమాండ్ చేశారు. వికలాంగుల సంక్షేమ శాఖలో అవినీతి జరుగుతుందని ఇటీవలే పత్రికల్లో వచ్చిన వార్తకు సంక్షేమ అధికారి పద్మావతి స్పందిస్తూ.. వాస్తవాలను రాతపూర్వకంగా రాసిస్తే చర్యలు తీసుకుంటామని పత్రిక ద్వారా ప్రకటించారు. దీంతో అధికారులు ఎవరెవరి దగ్గర ఎన్ని డబ్బులు డిమాండ్ చేశారు.. ఎన్ని డబ్బులు తీసుకున్నారో రాతపూర్వకంగా జిల్లా సంక్షేమ అధికారికి ఎన్పీఆర్డీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎవిడెన్స్ అందజేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బుక్క ఇస్మాయిల్ జిల్లా నాయకులు మన్నె పోచయ్య, గోపాల్ రెడ్డి, సమీ, మల్లేశం, యం భాస్కర్, బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలి







- జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్, సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి
- జేఏసీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ
- కలెక్టరేట్ ఎదుట ధర్నా
- జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేత

నవతెలంగాణ సిద్ధిపేట కలెక్టరేట్

అన్ని రకాల అర్హతలు కలిగిన చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అఖిలపక్షం జేఏసీ ఆధ్వర్యంలో చేర్యాల నుండి సిద్దిపేట కలెక్టరేట్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద రెండు గంటల పాటు ధర్నా నిర్వహించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్, సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ చారిత్రకంగా, రాజకీయంగా అన్ని అర్హతలు కలిగిన చేర్యాల ప్రాంతాన్ని ముక్కలు చెక్కలుగా విడిదీసి ఈ ప్రాంత ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అధికార బీఆర్ఎస్ పార్టీ నాయకులు రెవెన్యూ డివిజన్ విషయంలో నోరు మెదపకపోవడం ఏమిటని ప్రశ్నించారు. తాలూకాగా, నియోజకవర్గ కేంద్రంగా వెలుగు వెలిగిన చేర్యాల ఒక చిన్న మండలంగా కుదించబడి రోజురోజుకు అస్తిత్వాన్ని కోల్పోయిందని, గత కొన్ని సంవత్సరాలుగా జేఏసీ అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి గ్రామ సర్పంచులతో తీర్మానాలు చేపించి ప్రభుత్వానికి పంపినప్పటికీ తీర్మానాలు ఎక్కడ వేశారో అర్థం కాని పరిస్థితి నెలకొందన్నారు. ఇంత ఉద్యమం జరుగుతుంటే స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కనీసం చేర్యాల రెవెన్యూ డివిజన్ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించకపోవడం విడ్డూరమన్నారు. ప్రాంతేతరుడు కాబట్టే చేర్యాల ప్రాంతంపై వివక్ష చూపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రెవెన్యూ డివిజన్ అంశంపై వెంటనే మంత్రి హరీశ్‌రావు, ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించి చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ డివిజన్ అంశం పట్ల నిర్లక్ష్యం చేస్తే రాబోయే ఎన్నికల్లో వారికి తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ వైస్ చైర్మన్ చైర్మన్ పూర్మ ఆగంరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు వకలాభరణం నర్సయ్య పంతులు, సీపీఐ (ఎం) జిల్లా ఆముదాల మల్లారెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ నేత మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు, ఎంఎస్పి ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు మల్లిగారి యాదయ్య, బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి బస్వగళ్ళ సిద్దయ్య, వైఎస్ఆర్టీపీ రాష్ట్ర నాయకులు వెంకట్ రెడ్డి, టిడిపి చేర్యాల పట్టణ అధ్యక్షులు మిట్టపల్లి నారాయణరెడ్డి,మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ, కౌన్సిలర్ చెవిటి లింగం, సర్పంచులు చెరుకు రమణారెడ్డి, కూకట్ల బాలరాజ్ యాదవ్, సనాది సబితా భాస్కర్, తాడూరి రవీందర్, అఖిలపక్షం జేఏసీ నాయకులు బొడిగే గురువయ్య, తాడెం ప్రశాంత్, అవుశర్ల యాదయ్య, మంచాల చిరంజీవులు, బొమ్మగోని అంజయ్య గౌడ్, బండి చంద్రయ్య, పబ్బోజు రాములు చారి, ముస్త్యాల యాదగిరి,కొమ్ము రవి, గూడ రాజిరెడ్డి, చంద శ్రీకాంత్, రాళ్లబండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, నక్క యాదవ రెడ్డి, చొప్పరి రవి కుమార్,పుట్ట రాజు, బండి సుదర్శన్, కుడిక్యాల బాల్మోహన్, కత్తుల భాస్కర్ రెడ్డి, సుందరగిరి భాస్కర్, వలబోజు నరసింహాచారి, బిజ్జ రాము, సనవాల ప్రసాద్, చేటుకూరి కమలాకర్, బుట్టి బిక్షపతి, రాగుల శ్రీనివాస్ రెడ్డి, కొటిక్ ఉపేందర్, రంగు శివశంకర్, బూరుగు సత్తయ్య గౌడ్, రామడుగు బాలరాజు,కాటం మల్లేశం,ముంజే మల్లేశం, తాడూరి వెంకట్ రెడ్డి, గజ్జల సురేందర్, దాసరి ప్రశాంత్, సూర్ణ శ్రీకాంత్, పోతుగంటి ప్రసాద్, ఇప్పకాయల శోభ, వెలుగల రఘువీర్, అముదాల రంజిత్ రెడ్డి, వంగ కృష్ణారెడ్డి,కొంగరి వెంకట స్వామి, భూమని బాలరాజ్, పెంబర్ల కనకయ్య, నంగి కనకయ్య, తుమ్మ శ్రీనివాస్, ముస్త్యాల స్వామి దాసు, ఈరు మల్లయ్య, పుల్లూరు రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలోచనుంటే.. పెట్టుబడి పెద్ద కష్టమేమీ కాదు

బయటికెళ్లి ప్రపంచాన్ని అన్వేషించండి

గీతం తొలి ఏడాది విద్యార్థులకు ఓయో సీజీవో కవికత్ సూచన



నవతెలంగాణ-పటాన్‌చెరు

స్టార్టప్ నెలకొల్పాలనే ఉత్సుకత ఉన్న విద్యార్థుల ఆలోచనలో స్పష్టత ఉంటే పెట్టుబడి సేకరించడం పెద్ద కష్టమేమీ కాదని ఓయో చీఫ్ గ్రోత్ ఆఫీసర్ (సీజీవో) కవికత్ అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం,హై దరాబాద్ తొలి ఏడాది ప్రవేశం పొందిన విద్యార్థులతో శుక్రవారం ఆయన ముఖాముఖి నిర్వహించారు. వ్యవస్థాపకులుగా ఎదగాలని అభిలషించే వారు, తమ ఆలోచన సరైనదో, కాదో ముందుగా పరీక్షించుకోవాలన్నారు. తాము విద్యను అభ్యసిస్తున్న ప్రాంగణం వెలుపలికి వెళ్లి బయటి ప్రపంచాన్ని అన్వేషించాలని, వినియోగదారులు, భాగస్వాములు, విక్రేతలను కనుగొనాలని, ఆయా అంశాలను తమ అధ్యాపకులతో చర్చించి ప్రయోగాలు ప్రారంభించాలని సూచించారు. అలాగే తాము చేయాలనుకుంటున్న దానిని ఇతర వ్యాపార సంస్థలు ఎలా చేస్తున్నాయో కూడా అధ్యయనం చేయాలన్నారు. ఓయో ఆలోచనలకు సాంకేతిక నైపుణ్యాలను జోడించి వినియోగదారులను ఆకర్షిస్తున్నట్టుచెప్పారు. తాము ఈ స్థాయికి రావడానికి ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చామని, దేశవ్యాప్తంగా ఉన్న తమ నెట్‌వర్క్ హోటళ్లపై బోర్డులు పెట్టడం, రెల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, రహదారులపై చిన్న బూత్ పెట్టి బుకింగ్ చేయడం ద్వారా ప్రాచుర్యం పొంది, వినియోగదారుల మన్ననలను చూరగొన్నట్టు పేర్కొన్నారు. ఓయోలో తన ప్రస్థానం గురించి చెబుతూ, ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నా, వైఫల్యాల నుంచి నేర్చుకుంటూ నిరంతరం ప్రయోగాలు చేస్తూనే ఉన్నామన్నారు. 'వైఫల్యాలను సునాయాసంగా స్వీకరించండి, నేర్చుకుంటూ ఉండండి, సమతుల్య విధానాన్ని కొనసాగించండి' అని కవికత్ సూచించారు. కంప్యూటర్ ఇంజనీరింగ్ చదవాలనేది తన అభిలాష అయినా, ఫైనాన్స్ చదివానని, తన వత్తిజీవన ఆరంభంలోనే వ్యాపార అభ్యాసంలోకి అడుగిడినట్టు ఓయో సీజీవో చెప్పారు. జీవితాన్ని క్రికెట్ బంతితో పోలుస్తూ, ఆ బంతిని ఆడడమే జీవితం అనే హార్డ్ వేర్ కూడా తాను నేర్చుకున్నట్టు విద్యార్థుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. సోషల్ మీడియా వల్ల కొన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ, దానిని తెలివిగా, అవసరమైన మేరకే వినియోగించుకోవాలని, వీలయినంత వరకు దూరంగా ఉండడమే మేలన్నారు. ఓయో సేవలపై ప్రశంసలతో పాటు విమర్శలు కూడా వస్తుంటాయని, వినియోగదారుల నుంచి నేరుగా అందే ప్రతిస్పందనను సమీక్షించి, తదనుగుణంగా హోటల్ ర్యాంకింగ్స్‌లో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు కవికత్ చెప్పారు. విద్యార్థులను ప్రశ్నలడిగేలా ప్రోత్సహిస్తూనే, వారిని ఆకట్టుకునేలా జవాబులిచ్చారు.వర్ధమాన వ్యాపారవేత్తలకు స్ఫూర్తినిచ్చేలా సాగిన ఈ కార్యక్రమం ప్రాంగణాల వెలుపల ప్రపంచాన్ని అన్వేషించడానికి ప్రేరణనివ్వడంతో పాటు స్పష్టత ప్రాముఖ్యత, ఆవిష్కరణల పట్ల ఉత్సాహాలను పెంచిందనడంలో అతిశయోక్తి లేదు.కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్పీపీ) విజిటింగ్ ఫ్యాకల్టీ కవితా శర్మ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేయగా, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ వినయ్ కుమార్ అతిథిని సత్కరించారు.

తెలంగాణలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సే..



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఏఐసీసీ కార్యదర్శి, కర్నాటక నీటిపారుదల శాఖ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి బోసురాజును టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్‌కుమార్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బెంగళూరులోని సచివాలయంలో బోసురాజును కలిసి మంత్రి పదవి వచ్చిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలోని రాజకీయ పరిస్థితులు, కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల గురించి ఇరువురు చర్చించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని.. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని బోసురాజు తెలిపారు. కర్నాటకలో అనుసరించిన ఎన్నికల వ్యూహాలనే తెలంగాణలో కాంగ్రెస్ అధిష్టానం అనుసరించనుందని బోసురాజు స్పష్టం చేశారు. నాయకులు అందరూ కలిసి కట్టుగా పని చేయాలని ఈ సందర్భంగా సూచించారు.

బీఆర్ఎస్‌లోకి బీజేపీ మాజీ కౌన్సిలర్ శ్రీరామ్



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణానికి చెందిన 2వ వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీరామ్ సంగారెడ్డిలోని క్యాంపు కార్యాలయంలో చింతా ప్రభాకర్ సమక్షంలో బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. ఆయనకు చింతా ప్రభాకర్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. శ్రీరామ్ వెంకట్‌తో పాటు 50 మంది బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి చాలామంది బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కార్యక్రమంలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. కేసీఆర్ అభివృద్ధి పితామహుడని, తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో అగ్రగామిగా నిలిపిన దార్శనిక పాలకుడన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు,కౌన్సిలర్ విష్ణు, శ్రావణ్ రెడ్డి, జలెందర్ నూతన పార్టీలో చేరిన కార్యకర్తలు ఉన్నారు.



కుర్రా సత్యనారాయణను కలిసిన మాజీ జడ్పీటీసీ

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కుర్రా సత్యనారాయణను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా ఆయన్ను తన నివాసంలో మాజీ జడ్పీటీసీ కొలన్‌బాల్‌రెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కౌన్సిలర్ బీరప్ప, మాజీ ఎంపీటీసీ రత్నం తదితరులు ఉన్నారు.



స్వయం శక్తితో ఎదగాలి

నవతెలంగాణ-జిన్నారం

స్వయం శక్తితో ప్రతీ ఒక్కరు ఎదగాలని సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్ అన్నారు. జిన్నారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన అభిరుచి హెూటలను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అభిరుచి హెూటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జెడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్ బృందాన్ని శాలువాలతో సత్క రించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, నాయ కులు శ్రీనివాస్ గౌడ్, బ్రహ్మేంద్ర గౌడ్, గాండ్ల శ్రీనివాస్, మంద రమేష్, వివిధ గ్రామాల చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు జిన్నారం గ్రామస్తులు పాల్గొన్నారు.



రేజింతల్ సిద్దివినాయక ఆలయానికి సందర్శకుల తాకిడి

నవతెలంగాణ-న్యాల్కల్

జిల్లాలోనే ప్రఖ్యాతిగాంచిన న్యాల్కల్ మండలంలోని రేజింతల్ సిద్ధి వినాయక ఆలయంలో ప్రతినెలా పౌర్ణమి తర్వాత సంకట చతుర్థి ఘనంగా జరు గుతుంది. ఈసారి శుక్రవారం జరిగిన సంకట చతుర్థితలో స్వామి వారిని దర్శించుకునేందుకు జహీరాబాద్, బీదర్, సంగారెడ్డి పట్టణాలతోపాటు వివిధ మండల నుంచి పెద్ద ఎత్తున సందర్శకులు తరలివచ్చారు. భగవంతుడికి గరక, పూలు పండ్లు సమర్పించి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో అభిషేకం హారతి చేయగా.. భక్తులు దర్శించుకున్నారు. స్వామివారిని పూలతో, వెండి ఆభరణాలతో అందంగా అలంకరించారు.ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన సౌకర్యం ఏర్పాటు చేశారు.



జాతీయ స్థాయిలో ఎంపికైన క్రీడాకారులకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-హత్నూర

క్రీడాకారులు కష్టపడి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో రాణించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామిడి రాజు అన్నారు. జిల్లాలోని సంగారెడ్డి, హత్నూర, కంది తదితర మండలాలకు చెందిన పలువురు విద్యార్థులు కిక్ బాక్సింగ్, ఉష్ణు మార్షల్ ఆర్ట్స్ క్రీడల్లో రాష్ట్రస్థాయిలో బంగారు పతకాలు సాధించి జాతీయస్థాయికి ఎన్నికయ్యారు. ఈనెల 6 నుంచి 11 వరకు బీహార్‌లోని పాట్నాలో అండర్ 17 విభాగం, అండర్ 14 విభాగాలకు గాను జార్ఖండ్ రాష్ట్రం రాంచీలో 22 నుంచి 27 వరకు పోటీలు జరుగుతున్నాయి. క్రీడల్లో పట్టు, నైపుణ్యత ఉన్నప్పటికీ ఆర్థిక స్తోమత లేక పోటీలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్న ఆరుగురు క్రీడాకారులు మహేష్ గౌడ్, రిషిత, సుప్రియ, స్పందన, సింధు,వర్శిత లకు ఖర్చుల నిమిత్తం రూ.50,000 వేలు అందజేశారు. పతకాలు సాధించి భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనాలని, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందని, ఉన్నత విజయాలను పొందేందుకు ఎల్లవేళలా సహకరిస్తానని పులిమామిడి రాజు అన్నారు. ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం ముదిరాజ్ తదితరులు ఉన్నారు.



నిత్యం కాలుష్య జలాలు విడుదల

'శీతల్ కెమికల్ ' పరిశ్రమ పై పీసీబీకి స్థానికుల ఫిర్యాదు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం పారిశ్రామికవాడలోని శీతల్ కెమికల్ ప్రయివేటు లిమిటెడ్ అనే పరిశ్రమ నిత్యం కాలుష్య జలాలను బయటికి వదులుతున్నదని.. ఇదేందని అడిగితే 'దిక్కున్న చోట చెప్పుకోండి.. మమ్మల్ని ఎవరూ ఏం చేయలేరు' అని బెదిరింపులకు గురి చేస్తున్నదంటూ స్థానికులు పీసీబీ అధికారులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. వెంటనే సదరు పరిశ్రమ పై చర్యలు తీసుకోవాలని కోరారు.



టీచర్ లక్ష్మణ్ భౌతికదేహానికి సాగర్ షెట్కార్ నివాళి

నవతెలంగాణ-నారాయణఖేడ్

ఖేడ్ మండలంలోని కొండపూర్ హెచ్‌ఎంటీ తాండాకు చెందిన రిటైర్డ్ టీచర్ లక్ష్మణ్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకొని మృతుని ఇంటికెళ్లి భౌతికదేహానికి పూలమాల వేసి యువనేత సాగర్ షెట్కార్ నివాళ్లర్పించారు. బాబుచందర్,రావి సవైసింగ్, భూపాల్ సోషల్ మీడియా పాల్గొన్నారు.

కాంట్రాక్టు వర్కర్లమండీ..

కడుపు నిండదండి



- వెట్టి చాకిరి చేసిన గుర్తింపు కరువాయే
- భద్రత లేని నౌకర్లుగా ఇంకెన్నాళ్లు?
- సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మె వీడబోమని కార్మికుల స్పష్టీకరణ
- నెలరోజులవుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయం

నవతెలంగాణ-ఝరాసంగం

'పని బారెడు.... బత్యం జానెడు' అన్నట్టుగా ఉంది గ్రామ పంచాయితీ కార్మికుల పరిస్థితి. దేశానికి పల్లెలే పట్టుగొమ్మలు అని ఓ మహానుభావుడు పేర్కొన్నాడు. అలాంటి పల్లెలను ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచడం కోసం ఉదయం నిద్ర లేచిన నుంచి సాయంత్రం వరకు పంచాయతీ కార్మికులు గ్రామాల్లో వెట్టి చాకిరి చేస్తున్నారు. అయినప్పటికీ వారికిస్తున్న జీతం అంతంతమాత్రమే. దీంతో చాలీచాలని జీతాలతో వారి కుటుంబాలను నెట్టుకొస్తున్న పరిస్థితి. పని భారం మోస్తూ పనిచేస్తున్న తమను ప్రభుత్వం గుర్తించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో సమస్యల పరిష్కారానికి గత నెలరోజుల క్రితం మండలంలోని 33 గ్రామ పంచాయతీల కార్మికులు సమ్మె బాట పట్టారు. అయినప్పటికీ ప్రభుత్వం నుంచి నేటికీ ఎలాంటి స్పందన లేదు. కాగా సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సమ్మెను విరమించేది లేదని కార్మికులు స్పష్టం చేస్తున్నారు.

పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి..

మార్కెట్లో పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు వారు చెల్లించాలని కోరుతున్నారు. ప్రస్తుతం వీరికి ప్రతినెల రూ.8,500 చెల్లిస్తున్నారు. మండల వ్యాప్తంగా ప్రతినెల 74 మంది మల్టీపర్పస్ వర్కర్లకు రూ.8,500 చెల్లిస్తున్నామని, మిగిలిన 20 మంది కార్మికులకు రూ.5,000 చొప్పున చెల్లిస్తున్నమని అధికారులు చెబుతున్నారు. దీంతో ప్రభుత్వం అందించే వేతనాలు కుటుంబ పోషణకు ఏమాత్రం సరిపోవడం లేదని పంచాయతీ కార్మికులు వాపోతున్నారు. మరోపక్క నిత్యవసర సరుకులు ధరలు రోజురోజుకు పెరుగుతుండడంతో.. సరుకులు కూడా కొనుక్కో లేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన చెందుతున్నారు. కనీస వేతనం రూ.26000 చెల్లించి, ఉద్యోగాలను క్రమ బద్ధీకరించి, మల్టీపర్పస్ ప్రస్తుత విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని, విధులలో మరణించిన వారికి బీమా సౌకర్యం కల్పించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. కాగా గ్రామాల్లో పారిశుధ్య పనులు నిలిచిపోవడంతో మురికి కాలువలు, రోడ్లపై చెత్తా చెదారం ఎక్కడికక్కడ నిలిచిపోయి అపరిశుభ్రంగా మారుతున్నది. ఇంటింటా చెత్త సేకరణ పనులు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కో వాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. గ్రామాల్లో తాత్కాలిక సిబ్బందిని నియమించి పారిశుధ్య పనులను నిర్వహిస్తున్నా మని చెబుతున్నా... గ్రామాల్లో తాము తాత్కాలిక సిబ్బందిని అడ్డుకుంటామని తమ డిమాండ్లు పరిష్కారం అయ్యేవరకు సమ్మె విరమించబోమని కార్మికులు తెలుపుతున్నారు. ప్రభు త్వం వెంటనే స్పందించి తమ సమ్మెను విరమింపజేయాలని కోరుతున్నారు.

వేధిస్తున్న సిబ్బంది కొరత..

గ్రామ పంచాయతీల్లో జనాభా అవసరాలకు అనుగుణంగా సరిపడా సిబ్బంది లేరు. దీంతో ఉన్న సిబ్బందిపై పనిభారం పడుతోంది. ప్రభుత్వం అరకొర వేతనాలు చెల్లించి వెట్టిచాకిరీ చేయించుకుంటోందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యలు పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడంలేదు.

2011 జనాభా లెక్కల ప్రకారం ప్రతి 500 మంది జనాభాకు ఒక కార్మికుడు ఉండాలని 2018లో రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 51ని తీసుకొచ్చింది. జనాభాకు అనుగుణంగా కార్మికులను నియమించి రూ.8500 వేతనం చెల్లించాలని ఆ జీవోలో పేర్కొన్నారు. కానీ చాలా గ్రామ పంచాయతీల్లో కార్మికులకు ఆ జీవోలో పేర్కొన్న విధంగా వేతనాలు అందడంలేదు. మరికొన్ని గ్రామ పంచాయతీల్లో గతంలో గ్రామ అవసరాలను బట్టి కార్మికులను ఉద్యోగంలోకి తీసుకున్నారు. అలాంటి గ్రామపంచాయతీల్లో ఎంతవుంది కార్మికులు ఉన్నా రూ.8500 ల్లోనే సర్దుబాటు చేయాల్సి వస్తోంది. వాస్తవానికి ప్రతి పదేళ్లకోసారి జన గణన నిర్వహించాలి. 2021లో నిర్వహించాల్సిన జన గణన నిర్వహించకపోవడం గ్రామ పంచాయతీ కార్మికుల పాలిట శాపంగా మారింది. పంచాయతీ కార్మికుడు మృతిచెందితే రూ.2 లక్షల బీమా చెల్లించేందుకు సీఎం కేసీఆర్ నాలుగేళ్ల క్రితం హామీ ఇచ్చారు. కానీ నేటికీ ఇది అమలు కావడంలేదు. ప్రభుత్వం ప్రతి కార్మికుడికి బీమా సౌకర్యం కల్పించి ప్రీమియం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వం వెంటనే స్పందించాలి



ప్రభుత్వం వెంటనే స్పందించి మా సమస్యలను పరిష్కరించాలి. అధిక పని భారంతో సతమతమవుతున్నాం. పెరిగిన నిత్యవసర అందరిలక అనుగుణంగా కనీస వేతనం రూ.26000 చెల్లించి మా ఉద్యోగాన్ని క్రమబద్ధీకరించాలని కోరుతున్నాం. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారికి పది లక్షల సాధారణ బీమా వర్తింపజేయాలని, దహన సంస్కారాలకు రూ.3 వేలను ప్రభుత్వమే చెల్లించాలి. ప్రభుత్వం మా డిమాండ్లను అమలు చేసేంతవరకు సమ్మెను విరమించేది లేదు.

- బి.సంగన్న, పారిశుధ్య కార్మికుడు

బదిలీపై వెళ్తున్న ఎస్బీ ఇన్‌స్పెక్టర్‌కు ఘనంగా వీడ్కోలు



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన మహేష్ గౌడ్ సంగారెడ్డి మహిళా పోలీస్ స్టేషన్‌కు ఇన్‌స్పెక్టర్‌గా బదిలీపై వెళ్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయ ంలో ఆయనకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. స్పెషల్ బ్రాంచ్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా యస్.శివలింగం ఇన్‌స్పెక్టర్ మోమిన్ పేట్ సర్కిల్ బాధ్యతలు స్వీకరించారు. కాగా బదిలీపై వెళుతున్న ఇన్‌స్పెక్టర్ మహేష్‌గౌడ్ ఎస్పీ రమణ కుమార్ ఘనంగా సత్కరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడు తూ.. రెండేం డ్లకు పైగా జిల్లా స్పెషల్ బ్రాంచ్‌లో విధులు నిర్వ హించి, జిల్లాలో శాంతి భద్రతలకు సంబంధించి ఎప్పటికప్పుడు ముందస్తు సమాచారన్ని సేకరిస్తూ, శాంతి భద్రతల పరిర క్షణలో మహేష్ గౌడ్ తనదైన ముద్ర వేశారన్నారు. ఇదే విధం గా మహిళా పోలీస్ స్టేషన్‌లో కూడా సమర్థవంతంగా విధు లు నిర్వహించి, అధికారుల మన్ననలు పొందాలని కోరుకుం టున్నట్టు చెప్పారు. జిల్లా స్పెషల్ బ్రాంచ్‌కు వారందించిన సేవలు మరువలేనివని, ఆయన సేవలను కొనియాడుతూ జ్ఞాపికను అందజేశారు. తదనంతరం మహేష్‌గౌడ్ మాట్లా డుతూ.. అన్నిరకాలుగా సమర్థవంతమైన అధికారి అయిన జిల్లా ఎస్పీ దగ్గర విధులు నిర్వహించే అవకాశం కలగడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు చెప్పారు. గడిచిన రెండేండ్ల సర్వీసులో ఎన్నో కొత్త విషయాలను తెలుసుకున్నానన్నారు. ఈ అనుభవం తన సర్వీసులో మరింత సమర్థవంతంగా పనిచేయడానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ అశోక్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ శివలింగం, ఎస్బీ ఎస్సై యాదవరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం





నవతెలంగాణ-హత్నూర

మండలంలోని నస్తీపూర్ గ్రామ శివారులో గల వ్యవసాయ క్షేత్రంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలా భిషేకం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండలాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి మాట్లా డుతూ.. సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అని మరోసారి రుజువు అయిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రైతులకు 24 గంటలు ఉచిత కరెంటుతో పాటు రైతుబీమా, రైతు పెట్టుబడి సాయం చేయడం, చెక్ డ్యాములు నిర్మించడంతో పాటు రైతులకు రుణమాఫీ కింద రూ.19 వేల కోట్లు కేటాయించడం శుభ పరిణామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ బుచ్చిరెడ్డి, సర్పంచ్‌లు ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, సర్పంచులు వీరస్వామి గౌడ్,ఎల్లయ్య, రవీందర్ నాయక్, ఉప సర్పంచ్ సురేష్ గౌడ్,ఎంపీటీసీ లు విట్టల్ రెడ్డి, వీరేశం, యువత మండల అధ్యక్షులు కిషోర్, గమ్యం ఫౌండేషన్ చైర్మన్ సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ : రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ ప్రకటనతో మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద శుక్రవారం ఘనంగా సంబురాలు జరిపారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం బీఆర్ఎస్ మండలాధ్యక్షులు విట్టల్ మాట్లాడుతూ.. రుణమాఫీ, రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేయడం లాంటి పథకాలతో రైతులను తెలంగాణ ప్రభుత్వం ఆదుకుంటున్నదన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి,వైస్ ఎంపిపి డప్పు లక్ష్మి రామచంద్రయ్య, మల్లేపల్లి ఎంపీటీసీ రాందాస్, ప్రభుదాస్, సర్పంచులు రుక్మద్దీన్, నర్సింలు, మల్ల గౌడ్, వినోద్, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రుణమాఫీతో రాష్ట్రంలో పండుగ వాతావరణం





నవతెలంగాణ-సంగారెడ్డి

రైతుల రుణమాఫీతో రాష్ట్రంలో పండుగ వాతావరణం నెలకొన్నదని రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ చింతా ప్రభాకర్ చింతా ప్రభాకర్ అన్నారు. శుక్రవారం పంట రుణాల మాఫీపై హర్షం వ్యక్తం చేస్తూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో జరుగుతూ దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలుస్తున్నదన్నారు. కరోనా విపత్కర పరిస్థితిలో దేశం అతలాకుతలమవుతున్న.. రాష్ట్రంలో ఎవ్వరికీ ఇబ్బంది లేకుండా సీఎం కేసీఆర్ చర్యలు తీసుకున్నారన్నారు. లక్ష రూపాయల రుణ మాఫీతో రాష్ట్రంలో రైతులు సంతోషంగా ఉన్నారని, ఓ పండగ వాతావరణం నెలకొన్నదన్నారు. కార్యక్రమంలో సీడిసీ చైర్మెన్ కసాల రెడ్డి, సీడీసీ మాజీ చైర్మెన్ విజేందర్ రెడ్డి, పట్టణాధ్యక్షులు ఆర్.వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, మార్కెట్ కమిటీ చైర్మెన్ ప్రభా గౌడ్, జెడ్పీటీసీ కొండల్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు, సర్పంచులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

కంది మండలానికి చెందిన 30 మంది లబ్దిదారులకు రూ.1,347,000 విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు లను తన క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ చింతా ప్రభాకర్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడు తూ.. పేద, మధ్య తరగతి ప్రజలకు ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందన్నారు. కార్యక్రమంలో సంగారెడ్డి మండల అధ్యక్షులు కొత్తపల్లి చక్రపాణి, విజేందర్ రెడ్డి, లబ్దిదారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ క్లాస్‌ల పరిశీలన



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో గల స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బీఆర్ఎస్ రాష్ట్ర నేత, జిన్నారం ఎంపీటీసీ వెంకటేశం గౌడ్ బృందం డిజిటల్ తరగతుల బోధనను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో వారు కాసేపు చదువుల విషయమై చర్చించారు. ఈ క్రమంలో ఉపాధ్యాయ బృందాలను అడిగి విద్యార్థుల ప్రగతి పై ఆరా తీశారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఎమ్మెల్యే జీఎంఆర్ సహకారంతో ఈ పాఠశాలలో అత్యాధునికమైన ఫర్నిచర్, డిజిటల్ తరగతుల వ్యవస్థ ఏర్పాటు సౌకర్యాలు విద్యార్థులకు అందాయంటూ సంతోషం వ్యక్తం చేశారు. స్థానిక విద్యార్థుల సౌకర్యార్థం గ్రామానికి పాఠశాల దూరంగా ఉన్న క్రమంలో ప్రత్యేకంగా పరిశ్రమల సహకారంతో బస్సు సౌకర్యం కూడా కల్పించడం విద్యార్థులకు ఎంతో మేలుగా ఉందని.. విద్యార్థుల తరపున ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. మన ఊరు మనబడి ఇతర సామాజిక కార్యక్రమాల ద్వారా సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే జిఎంఆర్ అనేక సౌకర్యాలు కల్పిస్తున్నారని.. వారికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నేత వెంకటేశం గౌడ్ వెంట జిన్నారం మాజీ ఎంపీటీసీ అంతిరెడ్డిగారి శ్రీనివాస్‌రెడ్డి, వార్డ్ మెంబర్ గోకర్ శ్రీధర్‌గౌడ్, గ్రామ పంచాయతీ కో ఆప్షన్ నెంబర్ శ్రీనివాస్ గౌడ్, యువ నాయకులు బ్రహ్మేంద్రగౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

30వ రోజుకు పంచాయతీ కార్మికుల సమ్మె



నవతెలంగాణ-కొండాపూర్

సమస్యల పరిష్కారానికి పంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారానికి 30వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో కొనసాగుతున్న సమెలో సీఐటీయూ కొండాపూర్ మండల కన్వీనర్ ఎస్.బాబురావు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్మికులు గత 30 రోజులుగా సమ్మె చేస్తున్నా.. రాష్ట్ర ప్రభుత్వానికి పట్టదా అని మండిపడ్డారు. వెంటనే సంబంధిత మంత్రి, రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికుల రాష్ట్ర జేఏసీ నాయకులను చర్చలకు ఆహ్వానించాలని విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. మల్టీపర్పస్ వర్క్ విధానాన్ని రద్దు చేయాలని, 11వ పీఆర్సీ ప్రకారం 19500 వేతనం చెల్లించాలన్నారు. లేనిపక్షంలో పంచాయతీ కార్మికుల పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల కొండాపూర్ మండల అధ్యక్షులు సంజీవులు, ప్రధాన కార్యదర్శి వెంకయ్య, మండల నాయకులు విజేందర్, ఆనందం, నర్సింలు, రత్నయ్య, బాలయ్య, సుశీల, కవిత తదితరులు ఉన్నారు.

భేల్ గుర్తింపు ఎన్నికల్లో సీఐటీయూనే గెలిపించండి



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురంలోని భేల్ పరిశ్రమలలో ఈనెల 12 జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో సీఐటీయూనే గెలిపించాలని భేల్ సీఐటీయూ నాయకులు పెంటయ్య విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని సెంట్రల్ లేబర్ కమిషన్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం పెంటయ్య మాట్లాడుతూ.. సీఐటీయూను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. చుక్క గుర్తుపైన ఓటు వేయాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థ కోసం నిరంతరం పోరాడిన కార్మిక సంఘం సీఐటీయూనే అని అన్నారు. ప్రైవే టికరణ విధానాలపైన సమరశీల ఉద్యమాలు నిర్మించిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. సీఐటీయూని గెలిపిస్తే కార్మికులకు అన్ని సౌకర్యాలు సాధించి పెడతామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సతీష్ బాబు, ప్రభా కర్, నాగుల్ భాష, వీరన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సామర్థ్యాల పెంపునకు తొలిమెట్టు శిక్షణ



నవతెలంగాణ-న్యాల్కల్

ఉపాధ్యాయుల్లో సామర్థ్యాల పెంపునకు తొలిమెట్టు ఎఫ్‌ఎల్‌ఎన్ కార్యక్రమం ఉపయోగపడుతున్నదని ఎంఈఓ మారుతి రాథోడ్ అన్నారు. మిర్జాపూర్ (బి) ప్రభుత్వ పాఠశాలలో మండలంలోని ప్రాథమిక పాఠశాలలకు చెందిన 40 మంది ఉపాధ్యాయులకు తొలిమెట్టుపై శుక్రవారం శిక్షణా కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. ఈ శిక్షణలో భాషా, గణితం సబ్జెక్ట్ పై కనీస అభ్యా స సామర్థ్యాల నైపుణ్యం పెంపుదల చేసుకోవాలన్నారు. కార్య క్రమంలో ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ కంద్రప్ప, ఆర్పీలు మురళి, తుకారం, యాదయ్య, రవి పాల్గొన్నారు.

కొండాపూర్ : మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మల్కాపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో తొలిమెట్టు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో తెలుగు, గణితం మరియు ఆంగ్లంలో విషయాల పట్ల ప్రతీ ఉపాధ్యాయుడికి రెండ్రోజులపాటు శిక్షణ ఇస్తారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా సెక్టోరియల్ అధికారి ఏఎంఓ అనురాధ శుక్రవారం సందర్శించారు. పీరియడ్ ప్రణాళికలు, అభ్యాస పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని, వీటిని పాఠశాలలో 100శాతం వినియోగించి పిల్లల ప్రగతికై పార్ట్ పడాలని సూచిం చారు. కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ విజయకుమార్, ఎఫ్ ఎల్ ఎన్ నోడల్ ఆఫీసర్ జయలక్ష్మి, రిసోర్స్ పర్సన్ మహేష్ చంద్ర, నరేష్, గణేష్‌రావు తదితరులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న గో కార్ట్ రేసింగ్ ప్రదర్శన



నవ తెలంగాణ-నర్సాపూర్ : నర్సాపూర్ పట్టణ సమీపంలోని బీవీ రాజు ఇంజనీరింగ్ కళాశాలలో రెండవ రోజు శుక్రవారం ఐపెక్ జాతీయస్థాయి గో కార్ట్ రేసింగ్ ప్రదర్శన కొనసాగింది. మొదటిరోజు గో కార్ట్ కార్యక్రమం ప్రారంభించగా రెండవ రోజు వాహనాల పనితీరును తనిఖీ చేశారు. ఇందులో భాగంగా వాహనాల. బ్రేక్ టెస్టు, ఎక్సెలరేషన్ టెస్ట్, ఆటో క్రాస్, స్కిడ్ ప్యాడ్ టెస్టులు నిర్వహించారు. బ్రేక్ టెస్టులో అర్హత సాధిస్తేనే మిగతా టెస్టులకు అర్హత పొందుతారని నిర్వాహకులు తెలిపారు. చివరి రోజు శనివారం ఎం డ్యూరెన్స్ టెస్టులో అర్హత సాధించిన వారికి గో కార్ట్ రేసింగ్‌లో పాల్గొంటారని తెలిపారు. గో కార్ట్ రేసింగ్, కోసం బీవీఆర్‌ఐటీలో ప్రత్యేకంగా అర కిలోమీటర్ పొడుగునా ట్రాక్‌ను నిర్మించడం జరిగిందని ప్రిన్సిపాల్ సంజయ్ దుబే తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పారిశుద్ధ్యకార్మికుల సమ్మె

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలో గ్రామ పంచాయితీ కార్మికుల నిరవదిక సమ్మె 30వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పట్టించుకోకపోవడం ధారుణమన్నారు. గ్రామాల్లో చెత్త సేకరణ చేయక 30 రోజులు కావస్తున్నా గ్రామస్థులు ఇబ్బందులకు గురవుతున్నా దున్నపోతు మీద వాన పడినట్లు ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. ఇకనైనా ప్రభుత్వం కార్మికులకు వేతనాలను పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు ప్రవీణ్, దేవలక్ష్మి, మల్లేశం, బత్తుల రాములు, రవి, ఏసు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలకు టెండర్ల ఆహ్వానం

- 18 వరకు దరఖాస్తుల స్వీకరణ
- 49 మద్యం దుకాణాలకు టెండర్ పప్రక్రియ
- 21న కలెక్టర్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర గార్డెన్‌లో డ్రా
- జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ ఎండి అబ్దుల్ రజాక్

నవతెలంగాణ-మెదక్

మెదక్ జిల్లాలో ఉన్న మద్యం దుకాణాలకు టెండర్ ప్రక్రియ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని మెదక్ జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ ఎండి అబ్దుల్ రజాక్ తెలిపారు. శుక్రవారం జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ఉన్న 49 మద్యం దుకాణాలకు టెండర్ ప్రక్రియ నిర్వహించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్పష్టం చేశారు. 2023-25 సంవత్సరానికి మద్యం దుకాణాల టెండర్ నిర్వహించి, డ్రా ద్వారా దుకాణాల కేటాయింపు చేపడతామన్నారు. నవంబర్ 2023 వరకు ప్రస్తుతం అమ్ముతున్న మద్యం దుకాణదారులు కొనసాగుతారన్నారు. గత సంవత్సరం కొనసాగించిన మద్యం పాలసీ విధానాన్ని వచ్చే రెండు సంవత్సరాలకు వర్తిస్తుందన్నారు. మెదక్ జిల్లాలో మొత్తం 49 మద్యం దుకాణాలకుగాను అందులో ఎస్టీ 1, ఎస్సీ 6, గౌడ్స్ 9, మిగిలిన 33 మద్యం దుకాణాలకు ఓపెన్ కేటగిరి ద్వారా డ్రా తీయడం జరుగుతుందన్నారు. టెండర్ దరఖాస్తు చేయాలంటే 21 సంవత్సరాలు నిండి ఉండాలన్నారు. ఎక్సైజ్ డిపార్ట్మెంట్‌లో కేసులు ఉంటే అనర్హులుగా ప్రకటిస్తామన్నారు. దరఖాస్తు ఫారంతో పాటు ఆధార్ కార్డు, పాన్ కార్డు, మూడు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతచేయాలన్నారు. ఒక్కో మద్యం దుకాణానికి టెండర్‌కు రూ. 2 లక్షలను డిమాండ్ డ్రాఫ్ట్, లేదా చాలన్ రూపంలో చెల్లించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ దరఖాస్తుదారులు కుల దృవీకరణ పత్రం జత చేయాలన్నారు. ఈ నెల 18వ తేదీ వరకు జిల్లా కార్యాలయంలో మెదక్,



నర్సాపూర్, రామాయంపేట్‌కు సంబంధించి మూడు కౌంటర్లు ఏర్పాటు చేసి సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. పోస్ట్ ద్వారాగాని ఈమెయిల్ ద్వారాగాని దరఖాస్తు చేస్తే తిరస్కరించబడుతుందని స్పష్టం చేశారు. ఈ నెల 21వ తేదీన జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర గార్డెన్‌లో మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆధ్వర్యంలో డ్రా ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని ఎండి అబ్దుల్ రజాక్ తెలిపారు.

ఆవిష్కరణలకు వేదిక ఇంటింటా ఇన్నోవేటర్

10వ తేది వరకు గడువు పెంపు : కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ-మెదక్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతి సంవత్సరం ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం పేర్కొన్నారు. స్థానిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యావేత్తలు, రైతులు, గృహిణులు, మెకానిక్‌లు ఇలా ఎవరైనా తమ సృజనాత్మక ఆవిష్కరణలను ఆగస్టు 10వ తేదీ లోగా గడువు పెంచారని తెలిపారు. ఆవిష్కరణలను వాట్సాప్ నంబర్ 9100678543కు పంపాలని సూచించారు. అందులో ఆవిష్కరణకు సంబంధించి ఆరు వాక్యాలు, రెండు నిమిషాల వీడియో, ఆవిష్కరణ యొక్క నాలుగు ఫోటోలు, ఆవిష్కర్త పేరు, వృత్తి, చిరునామా, ఫోన్ నంబర్ వివరాలు పంపించాలన్నారు. వచ్చిన దరఖాస్తులను తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో పరిశీలించి ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి జిల్లా కేంద్రంలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తారన్నారు. ఈ అవకాశాన్ని ఆవిష్కర్తలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదనపు సమాచారానికి ఇంటింటా ఇన్నోవేటర్ జిల్లా సమన్వయకర్త రాజిరెడ్డి 8328599157 నంబర్‌ను సంప్రదించాలని తెలియజేశారు.

సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

సెకండ్ ఏఎన్ఎంలను అరెస్టు చేయడం అన్యాయం



నవతెలంగాణ-నర్సాపూర్

తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సెకండ్ ఏఎన్ఎంలు చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా శుక్రవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ పోలీస్ స్టేషన్‌లో ఉంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ప్రజలకు సేవలు అందించిన తమను రెగ్యులర్ చేయకుండా. రెగ్యులర్ నోటిఫికేషన్ విడుదల చేసి ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందన్నారు. రెగ్యులర్ చేయాలని పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోలేదన్నారు. తమ సమస్యను పరిష్కరించాలని సమస్యలు పరిష్కరించాలని అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా ఇలా అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నోటిఫికేషన్ రద్దుచేసి సెకండ్ ఏఎన్ఎం రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. వీరికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్, రెడ్డిపల్లి ఉపసర్పంచ్ అశోక్ గౌడ్, ఏఐటీయూసీ నాయకులు నందంలు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి మద్దతు తెలిపారు ఈ కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎంలు షీలా, బాలమణి ,నాగరాణి, కనక లతా, దేవి, స్వప్న ,కవిత లక్ష్మీ ,షేకమ్మలు ఉన్నారు.

చల్మెడలో ఫ్రైడే డ్రైడే

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ప్రతి శుక్రవారం నీటి నిల్వ తొట్టిలను శుభ్రపరచి ఆరబెట్టుకోవాలని, పాత సామానులు, టైర్లు, కొబ్బరి బోండాలు మొదలగు వాటిని గ్రామపంచాయతీ చెత్త వాహనానికి అందించాలని రెవెన్యూ సహాయకుడు తెలిపారు. నీటి నిల్వ గుంతలలో దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ వేయనైనది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చప్పేట నరసింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఆశ కార్యకర్తలు గ్రామ రెవెన్యూ సహాయకుడు, కారోబార్ పాల్గొన్నారు.

నూతన డీఎస్ఓను కలిసిన రేషన్ డీలర్లు

నవతెలంగాణ-మెదక్



మెదక్ జిల్లా డీఎస్ఓగా బాధ్యతలు స్వీకరించిన బ్రహ్మారావును శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా రేషన్ డీలర్ల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కుమార్, ప్రధాన కార్యదర్శి సుధాకర్, జిల్లా గౌరవ అధ్యక్షుడు ప్రభాకర్, కోశాధికారి శ్రీనివాస్, ఆయా మండలాల అధ్యక్షులు బిక్షపతి, అంతాగౌడ్, నర్సింలు, అజయ్, భుపాల్ గౌడ్, అజీమ్, నాయకులు శ్రీనివాస్, శేకర్ రెడ్డి, శంకర్, నవీన్ తదితరులు ఉన్నారు.

టేక్మాల్ తహసీల్దార్‌గా మల్లేశం

నవ తెలంగాణ-టేక్మాల్



టేక్మాల్ నూతన తహసీల్దార్ మల్లేశం శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆర్‌డిఓ కార్యాలయంలో ఆఫీస్‌లో డివిజనల్ అడిషనల్ ఆఫీసర్ గా పనిచేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న హర్దీప్ సింగ్ మెదక్ కలెక్టరేట్‌కు బదిలీపై వెళ్లారు. మల్లేశం మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేయడం సిద్ధంగా ఉన్నానన్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

కుళ్లిపోయిన స్థితిలో మృత దేహం లభ్యం

నవతెలంగాణ-నార్సింగి



మండలంలోని సంకాపూర్ అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. డ్యూటీలో భాగంగా అటు వైపు వెళ్లిన ఫారెస్ట్ గార్డ్ మృత దేహం ఉండడం గమనించి గ్రామ సర్పంచ్ సుజాత శ్రీనివాస్ కి సమాచారం అందజేశారు. సర్పంచ్ విషయాన్ని నార్సింగి పోలీసులకు తెలియజేయగా సంఘటనా స్థలానికి ఇంఛార్జి ఎస్ఐ బాల్‌రెడ్డి సిబ్బందితో చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు తెలిపిన ప్రాథమిక వివరాల ప్రకారం మృత దేహం పురుషునిదిగా భావిస్తున్నట్టు, పూర్తిగా కుళ్ళి పోయి ఉందని, ఎముకలు మిగిలాయని, చనిపోయి 20-25 రోజుల అయి ఉండొచ్చని భావిస్తున్నామన్నారు. మృతదేహం ఎముకలు చెల్లా చెదురుగా ఉన్నాయని, అడవిలో తిరిగే జంతువులు మృతదేహాన్ని తినడం వల్ల అలా జరిగినట్టుగా భావిస్తున్నామన్నారు. మృతుని చేతికి వెండి కడియం ఉందని, క్రీమ్ కలర్ రెడీమేడ్ చొక్కాతో పాటు బనీన్ ధరించి ఉనట్టుగా ఉందన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నార్సింగి ఇంఛార్జి ఎస్ఐ బాల్ రెడ్డి తెలిపారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో వనమూలికల దినోత్సవం

నవ తెలంగాణ-గజ్వేల్



గజ్వేల్‌లో వనమూలికా దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో మూలికా చెట్లు అలోవెరా, తులసి, తిప్ప తీగ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్ మాట్లాడుతూ చెట్లు మానవాళికి ఎంతో అవసరమని ప్రతి ఒక్కరూ చెట్లను పెంచాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. భారత్ స్వాభిమాన్ పతంజలి యోగ సమితి ఆధ్వర్యంలో మూలికా దినోత్సవం సందర్భంగా ఔషధ గుణాలు కలిగిన చెట్లను ఉచితంగా పంపిణీ చేసి వాటి ప్రాముఖ్యత తెలియజేస్తున్న పతాంజలి సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రంగాచారి, నరేంద్ర, లయన్ నాగేందర్, దొంతుల సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ చిన్న శంకరంపేట



మండల పరిధిలోని ఎస్, కొండాపూర్ గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ పాదయాత్రలో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతరాజు రమణా ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంటారెడ్డి తిరుపతిరెడ్డి ప్రచార కార్యక్రమం మొదలుపెట్టారు. ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు కొనసాగింది. గడపగడపకు తిరుగుతూ ప్రజలకు కరపత్రాలు పంచుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణి వెబ్సైట్‌ను రద్దుచేసి రైతులకు పాత పట్టా పాస్ పుస్తకాలు వర్తింపజేస్తూ పాత విధానాన్ని కొనసాగిస్తామని పేర్కొన్నారు. మహిళలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని తెలిపారు. పండించిన పంటకు రైతులకు మద్దతు ధర కల్పిస్తామని తెలియజేశారు. ఏకకాలంలో రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మాజీ సర్పంచ్ రామచందర్ గౌడ్, శంకంపేట మాజీ సర్పంచ్ శ్రీమాన్ రెడ్డి, ఉదయ్ కుమార్, ముసలాయ లక్ష్మీనారాయణ, దొంత కృష్ణ, దొంత వెంకటి, రంగి ఎల్లం, మోర మల్లేశం, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గౌడ హాస్టల్ నిర్వహణ కమిటీ సభ్యులు గూడూరి కృష్ణ గౌడ్‌కు సన్మానం

నవతెలంగాణ-మెదక్ టౌన్



గౌడ హాస్టల్ నిర్వహణ కమిటీ సభ్యులుగా గూడూరి కృష్ణ గౌడ్ ఎన్నిక కావడం పట్ల మెదక్ పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలోని సాయి బాలాజీ గార్డెన్‌లో గౌడ హాస్టల్ నిర్వహణ కమిటీ సభ్యులు గూడూరి కృష్ణ గౌడ్ ఎన్నిక అయ్యారు. మెదక్ పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు గడ్డమీది కృష్ణ గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు సురేందర్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్‌లు శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గూడూరి కృష్ణ గౌడ్ గత నాలుగు పర్యాయాలుగా నిర్వహణ కమిటీ సభ్యులుగా పనిచేస్తూ మెదక్ జిల్లాకు పేరు తీసుకొచ్చారని అభినందించారు. గౌడ హాస్టల్‌ను మనం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దొంతి ముత్యం గౌడ్, మంగ రమేష్ గౌడ్, మంగ శ్రావణ్ గౌడ్, గూడూరు ఆంజనేయులు గౌడ్, సుభాష్ చంద్రబోస్ గౌడ్, శోభన్ గౌడ్, నాగరాజు గౌడ్, జనార్దన్ గౌడ్, గూడూరి అరవింద్ గౌడ్, మాదురి కృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఎన్నికలకు రాజకీయ పార్టీలు సహకరించాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ -మెదక్



రాబోయే ఎమ్మెల్యే ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల అధికారులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్త ఓటర్ల నమోదుకు రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. మెదక్ జిల్లాలోని శాసన సభల నియోజక పరిధిలో గల పోలింగ్ కేంద్రాల సౌకర్యాలు, పోలింగ్ కేంద్రాల షిఫ్టింగ్, కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, కొత్త ఓటర్ల నమోదు, ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు పాటించాల్సిన అంశాలపై చర్చించారు. 1500కు మించి ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలకు ఈసిఐ అనుమతితో ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గం పరిధిలో ఎన్నికల ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేస్తామని, పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఫారం 6, ఫారం7, ఫారం 8 ద్వారా ఆన్‌లైన్ నమోదుకు రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమాలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆయా పార్టీల నాయకులు నర్సింలు, శ్రీనివాస్, సయెద్ ఇష్రాత్ అలీ, షేక్ సలీం వివిధ రాజకీయపార్టీల నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఇది ప్రజాస్వామిక వాదుల విజయం

మెదక్‌లో కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

నవతెలంగాణ-మెదక్



విచ్ఛిన్నకర శక్తుల నుంచి ప్రజాస్వామ్యం విముక్తి పొందడానికి రాహుల్ గాంధీ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రుజువు చేసిందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ, మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హఫీజ్ పేర్కొన్నారు. శుక్రవారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై గుజరాత్ సెషన్ కోర్టు విధించిన శిక్షపై స్టే విధించడంతో మెదక్ పట్టణంలో కాంగ్రెస్ కార్యకర్తలు పటాకులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామిక విలువలను పాతర వేసే విధంగా మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, దాన్ని అడ్డుకునే క్రమంలో రాహుల్ గాంధీని టార్గెట్ చేశారని ఆరోపించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుందని తెలిపారు. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం కూడా వెంటనే పునరుద్ధరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విక్రమ్, బబ్లు, శ్రీకాంత్ రెడ్డి, సంజీవ్, షేక్ సల్మాన్, లాలు భాయ్, నవీన్ చౌదరి, జాకీర్, వెంకటేష్, నర్సింలు, అమీర్, బిక్షపతి, చందర్, చోటు, సామెల్ తదితరులు పాల్గొన్నారు.

యాస్మిన్ బేగంకు రూ. 6 లక్షల ఆర్థిక సహాయం

మాట నిలబెట్టుకున్న మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్



ఎడతెరిపిలేని వర్షాలతో నివాస గృహం నెలకూలిన ఘటనలో గర్భంలోని శిశువును కోల్పోయి తీవ్ర గాయాలపాలైన యాస్మిన్ బేగంకు వైద్య చికిత్స నిమిత్తం రూ. 6 లక్షల ఆర్థిక సహాయాన్ని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అందజేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని వెల్నెస్ హాస్పిటల్‌కు వెళ్లి బాధితురాలిని పరామర్శించి కుటుంబీకులకు రూ. 6 లక్షల ఎల్‌ఓసిని అందజేశారు. మెదక్ పట్టణం మిలిటరీ కాలనీలో నివాసముండే సర్వర్ ఇంటి పై కప్పు ఇటీవల కురిసిన వర్షాలకు గోడ కూలిపోయింది. ఈ ప్రమాదంలో నిండు గర్భిణీ అయిన సర్వర్ కూతురు యాస్మిన్ బేగం తీవ్రంగా గాయపడింది. ఇదే క్రమంలో గర్భంలోని శిశువు మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని ప్రమాద వివరాలను తెలుసుకొని కుటుంబాన్ని ఓదార్చారు. ప్రమాదంలో గాయపడిన యాస్మిన్ బేగం పూర్తి వైద్య ఖర్చులు భరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం బాధితురాలి మొత్తం వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 6 లక్షల ఎల్‌ఓసిని జిల్లా మంత్రి హరీష్ రావు ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి మంజూరు చేయించి బాధిత కుటుంబీకులకు ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అందజేశారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

నవతెలంగాణ-నార్సింగి



రైతులకు రుణమాఫీ ప్రకటించిన సీఎం కేసీఆర్ చిత్రపటానికి మండల వ్యాప్తంగా పాలాభిషేకం నిర్వహించారు. నార్సింగి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు ఆధ్వర్యంలో పట్టణంలోని శివాజీ చౌరస్తా వద్ద పార్టీ నాయకులు, రైతులతో కలిసి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి జెడ్పీటీసీ బానాపురం కృష్ణా రెడ్డి, ఎంపిపి చిందం సబిత రవీందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి అని మరోసారి నిరూపించుకున్నారన్నారు. కేసీఆర్ పథకాలు ఎన్నికల స్టంట్ అని, రైతుల రుణ మాఫీ ఎటుపోయిందని ఎద్దేవా చేసిన ప్రతిపక్షాలకు ఈ రుణ మాఫీ చెంప పెట్టు లాంటిదన్నారు. ముచ్చటగా మూడోసారి కూడా కేసీఆర్ సీఎం గద్దెనెక్కడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ, ఎంపిపి, మండల అధ్యక్షుడితో పాటు వైస్ ఎంపిపి సుజాత శంకర్, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు ఏర్రం అశోక్ గుప్తా, ఉప సర్పంచ్ కాలేరు యోగి, మండల రైతు కో-ఆర్డినేటర్ లింగా రెడ్డి, చెగుంట ఏ.ఎం.సి వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రాజేష్, పీ.ఏ.సీ.ఎస్ చైర్మన్ శంకర్ గౌడ్, వలు గ్రామాల సర్పంచులు చత్రియా నాయక్, షేక్ షరీఫ్, వార్డు సభ్యుడు ఎండీ ఫరీద్, పార్టీ నాయకులు రబ్బానీ, రాం రెడ్డి, ప్రభాకర్, భూపతి రాజు, రాజశేఖర్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన నారాయణరావు పేట మండల పరిధిలోని గుర్రాల గుంది, జక్కాపూర్ గ్రామాల మధ్య శుక్రవారం జరిగింది. చిన్నకోడూర్ ఎస్సై సుభాష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం చిన్నకోడూరు మండలం విఠలాపూర్ గ్రామానికి చెందిన చెలుకల తిరుపతిరెడ్డి (53) శుక్రవారం సిద్దిపేటకు ప్లాటు రిజిస్ట్రేషన్ పని మీద బైక్‌పై వెళ్లి పనిముగించుకుని తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో గుర్రాలగుంది, జక్కాపూర్ గ్రామాల మధ్య బైక్‌ను ఎదురుగా వస్తున్న వేములవాడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తిరుపతిరెడ్డి తలకు కాళ్ళు, చేతులకు తీవ్ర గాయాలవగా, గమనించిన స్థానిక ఎంపీటీసీ ఆకుల హరీశ్ 108 సహాయంతో అతన్ని సిద్దిపేట ప్రభుత్వ హస్పిటల్‌కు తరలించగా, అతను అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు దృవీకరించారు. మృతుడి కుమారుడు రమేష్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రుణమాఫీతో రైతుల హర్షం

నవతెలంగాణ-కోహెడ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాలతోపాటు చెంచల్ చెర్వుపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ భీంరెడ్డి సత్యవతి, రాజిరెడ్డిల ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద సీఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు, హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వంగా రైతు రుణాలను మాఫీ చేసి మరోసారి రైతు పక్షపాతిగా నిలిచిన సీఎం కేసీఆర్‌కు తెలంగాణ యావత్తు రైతులందరు అండగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఆవుల మహేందర్, గ్రామశాఖ అధ్యక్షులు భిక్షపతి, సోషల్ మీడియా నియోజకవర్గ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ నాయకులు బాపిరెడ్డి, చిన్న మహేందర్, వార్డు సభ్యులు తిరుపతిరెడ్డి, మోహన్‌రెడ్డి, మల్లేషం, రవిందర్‌రెడ్డి, వెంకటొరెడ్డి, రవి, సంపత్, మహేందర్, యాదగిరి, లక్ష్మన్, యాదయ్య, శ్రీకాంత్, రాజయ్య, రాజలింగం, సత్యం, రాజయ్య, శ్రీనివాస్, ముకుందరెడ్డి, సంజీవరెడ్డి, కనుకరెడ్డి, లక్ష్మయ్య, కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓట బంది వీఆర్‌ఏల అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

నవతెలంగాణ-రాయపోల్



ఓట బంది పద్ధతిలో గ్రామ రెవెన్యూ సహాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామని ఆ సంఘం బాధ్యులు రామకృష్ణయ్య అన్నారు. ఓటాబందీ పనిచేస్తున్న వీఆర్‌ఏలను క్రమబద్ధీకరిస్తే వేల కుటుంబాల జీవితాలు ఆగమయ్యే పరిస్థితిలో నెలకొన్నాయని వారిని పాత పద్ధతిలోనే కొనసాగించాలని శుక్రవారం చలో అసెంబ్లీకి పిలుపునివ్వగా పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటాబందీ వీఆర్‌ఏలుగా విధులు నిర్వహిస్తున్న వారి కుటుంబాలు వంతుల వారిగా ఏడాది లేదా రెండు సంవత్సరాలకు ఒకసారి మారుతూ పనిచేస్తు వారి కుటుంబాలు పోషించుకుంటున్నారు. గత కొన్ని శతాబ్దాల క్రితం 0.50 పైసల వేతనం తీసుకుంటూ గ్రామంలోని ప్రజలకు ప్రభుత్వ అధికారులకు సేవలు అందిస్తూ గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతున్నారు. టిడిపి హయాంలో క్రమ పద్ధతిలో అప్పుడు ఎవరు పని చేస్తున్నారో వారినే పర్మినెంట్ వీఆర్‌ఏలుగా రికార్డుల్లో పేర్లు నమోదు చేశారు. వారి పేరు మీదనే అప్పటి నుండి ఇప్పటి వరకు ఓటబంది వీఆర్‌ఏలుగా వంతుల వారిగా విధులు నిర్వహిస్తూ వేతనాలు తీసుకుంటున్నారు. వీఆర్‌ఏలు మాత్రం పాత పద్ధతిలోనే కొనసాగించాలని తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాలు నిర్వహించిన సందర్భాలు కూడా ఉన్నాయి. గతంలో ఏపీపీఎస్ సి ద్వారా ప్రభుత్వం దాదాపు 3 వేల మంది వీఆర్‌ఏలను నియమించింది. గత మే నెల 18న జరిగిన క్యాబినెట్ సమావేశంలో సీఎం కేసీఆర్ వీఆర్‌ఏలను క్రమబద్ధీకరిస్తామని పేర్కొన్నారు.తాతల కాలం నుండి వెట్టి చాకిరి చేసి 0.50 పైసల పని చేశామని ఇప్పుడు ఒకే వ్యక్తికి ఉద్యోగం కట్టబెట్టడం వల్ల ఓట బంది ద్వారా విధులు నిర్వహించే వేల కుటుంబాలకు ఆర్థిక నష్టం జరగడమే కాకుండా ఉపాధి కోల్పోయి అన్యాయం జరుగుతుందన్నారు. 23 వేల పట్టాదారుల కోసం ఐదు లక్షల మంది ఓట బంది కార్మికులకు ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు. వెంటనే ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓటబంది వీఆర్‌ఏలు బిక్షపతి, కరుణాకర్, నాగరాజు, యాదయ్య, యాదగిరి, నర్సయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

జెండా మోసిన ప్రతి కార్యకర్తకు కుటుంబానికి బీఆర్ఎస్ అండ

నవతెలంగాణ-మర్కుక్



జెండా మోసిన ప్రతి కార్యకర్తకు కుటుంబానికి బీఆర్ఎస్ అండగా నిలుస్తుందని మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, ఎంపీటీసిల ఫోరం మర్కుక్ మండలాధ్యక్షులు రాజబోయిన కృష్ణ యాదవ్‌లు అన్నారు. మండల పరిధిలోని దామరకుంట గ్రామానికి చెందిన దేవి సత్తయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.మృతుడి బీఆర్ఎస్ పార్టీలో సభ్యత్వం ఉండడంతో మృతుడు సత్తయ్య పేరు పై రెండు లక్షల రూపాయల భీమా చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాయత్రి బాలనర్సయ్య,గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి బాబు,ఉప సర్పంచ్ ఆంజనేయులు, నాయకులు సంతోష్ యాదవ్,ని-ాయికుమార్, ఎండి.లతీఫ్, కీర్తి కృష్ణ, తదితరులున్నారు.

స్కూల్ బస్సు ఢీకొని వృద్ధురాలు మృతి



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్ : స్కూల్ బస్సు ఢీకొని వృద్దురాలు మృతి చెందిన సంఘటన గజ్వేల్ మండలం సింగాటం గ్రామంలో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన వృద్ధురాలు ఎల్లవ్వ(60) శుక్రవారం సాయంత్రం గ్రామంలో రోడ్డు దాటుతుంది. అదే సమయంలో గజ్వేల్‌లోని ప్రైవేట్ స్కూల్ డ్రైవర్ అజాగ్రత్త వల్ల అతివేగంతో వచ్చి ఎల్లవ్వను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఎల్లవ్వ అక్కడికక్కడే మృతి చెందింది. అక్కడే ఉన్న స్థానికులు గమనించి బస్సును అడ్డుకున్నారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మృతురాలి కుటుంబాన్ని ఆదుకోవాలి

ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు నాచారం శేఖర్ డిమాండ్ సింగాటం గ్రామంలో గీతాంజలి ఒలంపియడ్ స్కూల్ బస్ డ్రైవర్ వేగంతో వచ్చి మహిళను బస్‌తో ఢీకొట్టడంతో ఎల్లవ్వ అక్కడికక్కడే మరణించిందని ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు నాచారం శేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. గీతాంజలి స్కూల్ బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బస్సు లో నుంచి కిందకి దిగిన విద్యార్థినిని కూడా బస్సు డీ కొట్టిందన్నారు. ఆ విద్యార్థికి స్వల్ప గాయాలయ్యాయని పేర్కొన్నారు. ఎల్లవ్వ కుటుంబాన్ని పరామర్శించారు. వారి వెంట నాయకులు రంజిత్, కార్తిక్, వినయ్, రవి, తదితరులు ఉన్నారు.

ఆయిల్ ఫామ్ సాగుపై 8న అవగాహన

నవతెలంగాణ-నిజాంపేట : ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు 8వ తేదిన మెదక్ కలెక్టరేట్‌లో అవగాహన సదస్సు ఉంటుందని మండల వ్యవసాయ అధికారి సతీష్ కుమార్ తెలిపారు. జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ అవగాహన సదస్సుకు రైతులు అధిక సంఖ్యలో హాజరై అధిక దిగుబడిని పొందాలన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-వర్గల్



నెల రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతుగా మండల కేంద్రంలో సిఐటియు జిల్లా నాయకుడు వెంకటచారి సంఘీభావం ప్రకటించారు. శనివారం ఆయన మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని గత 30 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని అన్నారు. ఏళ్ల తరబడి గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వారిని పేర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే కార్మికులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ సమ్మెలో ఎల్లయ్య యాదగిరి నారాయణ చెన్నయ్య కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ ట్రాక్టర్‌ను అడ్డుకున్న కార్మికులు

నవతెలంగాణ-మద్దూరు



మద్దూరు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ చేత్త సేకరణ ట్రాక్టర్‌ను గ్రామపంచాయతీ కార్మికులు శుక్రవారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ 30 రోజులుగా సమ్మె చేస్తున్నామని తెలిపారు. మద్దూరు గ్రామ పంచాయతీ అధికారులు ప్రైవేటు సిబ్బందితో గ్రామపంచాయతీ చెత్త సేకరణ ట్రాక్టర్ లో చెత్త వేసుకొని డంపింగ్ షెడ్ కు తరలిస్తుండగా అడ్డుకున్నామని తెలిపారు. ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించకుండా ప్రైవేటు కూలీలను పెట్టుకొని గ్రామాల్లో పనులు చేయించడం సరైన పద్ధతి కాదని తమ డిమాండ్లు పరిష్కరించాలని వారు కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేదం.. ఆరోగ్యానికి ఎంతో మేలు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్





మన జీవనశైలి మారడంతో అన్ని వ్యాధులు కూడా మారాయి. ఇప్పుడు ఉన్న ఎక్కువ వ్యాధులు కేవలం ఊబకాయం మానసిక ఆవేదనలు నిద్రలేమి మల్ల వచ్చేవి ఎక్కువ. ఆహారం, నిద్ర, బ్రహ్మచర్యం ఈ మూడింటివి త్రీ స్తంభాలుగా ఆయుర్వేదం చెబుతుంది. వీటిని మనం సమతుల్యంగా పెట్టుకోగలిగితే వ్యాధులను మనం అరికట్టవచ్చు. అసలు మన వంటగది ఒక చిన్న మందుల కొలువు. అది మర్చిపోయి జీవనశైలిని మార్చుకొని కొత్త వ్యాధులను తెచ్చుకుంటున్నాం .ఇప్పుడున్న పరిస్థితులలో మనుషులు కేవలం ఆ క్షణం తమ నొప్పి నుండి వ్యాధి నుండి ఉపశమనం కోరుకుంటున్నారు. అంతేకానీ ఆ వ్యాధికి కారణం కానీ మొత్తంగా ఉపశమనం గురించి ఆలోచించడం లేదు.భారతదేశ ప్రభుత్వం 2014 నాడు ఆయుష్ మంత్రిత్వ శాఖను రూపొందించింది అప్పటినుండి అన్ని విధాలుగా ఆయుష్ ముఖ్యంగా ఆయుర్వేద యోగ యొక్క గొప్పతనాన్ని చాటిస్తుంది.ఆయుర్వేదం యొక్క ముఖ్య ఉద్దేశం అసలు మనిషి వ్యాధి బారిన పడకుండా చూడడం. ఋతు చర్యలో మనకు అనేక వ్యాధులు వస్తుంటాయి అలాంటి ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులకు ఆయుర్వేదంతో మంచి చికిత్సలు ఉన్నాయి.



ఆయుర్వేద చెట్లు ఉపయోగాలు...

- తిప్పతీగ మధుమేహానికి ఎంతో బాగా ఉపయోగపడుతుంది.
- త్రిఫల సర్వ ఔషధం గా దీనిని చెప్పుకోవచ్చు
- తులసి దగ్గు జలుబుకి ఎంతో మేలు చేస్తుంది
- వావిలాకు నొప్పులకు ఎంతగానో ఉపశమనం కలిగిస్తుంది.
- కరక్కాయపొడి దగ్గుకి దీన్ని మించిన ఔషధం లేదు.
- ఉసిరికాయ పసుపు రెండు కలిపి తింటే మధుమేహానికి అద్భుతమైన చికిత్స మరియు షుగర్ లెవెల్స్ చాలా వరకి అదుపులో ఉంటాయి.
- సర్పగంధం బీపీ యొక్క చికిత్సల అద్భుతంగా పనిచేస్తుంది.
- అశ్వగంధం నిద్రలేమి మరియు మానసిక ఆందోళనలో ఉపయోగిస్తారు.
- ఇలా చూస్తే ఆయుర్వేదంతో ఎన్నో అద్భుతాలు ఉన్నాయి.

ఆయుర్వేదంతో దీర్ఘకాలిక వ్యాధులు దూరం

దీర్ఘకాలిక వ్యాధులను మనం ఆయుర్వేదంలో ఉపశమనం తెచ్చుకుందాం ఆయుర్వేద తో కూడా ఎమర్జెన్సీ మెడిసిన్ ఉంది. ఆయుర్వేదాన్ని జీవన విధానంగా మారుస్తూ వ్యాధులకు దూరంగా ఉందాం ఆహారం నిద్ర విషయం జాగ్రత్తగా ఉంటే ఎన్నో వ్యాధులకు దూరంగా ఉండవచ్చు. ఈ కాలంలో ఆధునికత అభివృద్ధి చెందింది కానీ ఇప్పటికి కొన్ని శాస్త్ర చికిత్సలను మనం సుశ్రుత సైతం లో నుండి తీసుకున్నవే



డాక్టర్ రాగి వినిత, ఆయుర్వేద వైద్యురాలు

ఏక కాలంలో రుణమాఫీ చేసిన ఘనత చరిత్ర కాంగ్రెస్ పార్టీదే

నవతెలంగాణ-చిన్నకోడూరు



రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేసిన ఘనత చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని యువజన కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా నాయకులు అజ్జు యాదవ్ అన్నారు. బీఆర్ఎస్ నాయకులు రుణమాఫీ చేస్తున్నామని గర్వంగా చెప్పుకోవడం కాదని, రూ.లక్ష రుణమాఫీతో పాటు ఈ ఐదేళ్లలో రూ.70 వేల వడ్డీ అయిందని, వడ్డీతో సహా ఏకకాలంలో చెల్లించి రైతులకు మేలు చేయాలని తెలిపారు. వడ్డీ పెరగడానికి కారణం బీఆర్ఎస్ ప్రభుత్వమే కాబట్టి ఆ బాధ్యత కూడా తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2018 ఎన్నికల్లో హామీ ఇచ్చి, 2023 ఎన్నికల సమయంలో కేసీఆర్ లక్ష రూపాయల రుణమాఫీ చేస్తున్నాం సంబరాలు చేసుకోండి అనడం విడ్డూరంగా ఉందన్నారు. లక్ష రూపాయలకు గత 5 సంవత్సరాల వడ్డీని ఎవరు కట్టాలి, దీని పై రైతులకు వివరణ ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏక కాలంలో 2లక్షల రుణమాఫి చేస్తామని ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దుగ్యాని వెంకటేశం యాదవ్, ఉపాధ్యక్షులు సింగిరాల రాజు, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు బుర్ర వెంకటయ్య గౌడ్, చిక్కుడు అనిల్ ముదిరాజ్, గ్రామ రైతులు పొన్నాల దుర్గయ్య, ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

ఏర్రోల్ల శ్రీనివాస్ ను కలిసిన మ్యాకల కనకయ్య ముదిరాజ్

నవతెలంగాణ-మర్కుక్



తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ డా. ఎర్రోల్ల శ్రీనివాస్‌ను ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యాక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన మ్యాకల కనకయ్య ముదిరాజ్ శుక్రవారం హైదరాబాద్ లోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా మర్కుక్ బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి, మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ తో కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆయనను ను శాలువాతో సన్మాంచి, ముదిరాజ్ సమాజం అభివృద్ధితో పాటు , బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం పాటు పడాలని కనకయ్యకు ఎర్రోల్ల శ్రీనివాస్ సూచించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం నిరంతరం పని చేయాలన్నారు.

రెండో రోజూ కొనసాగుతున్న యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల రెగ్యులరైజేషన్ పాదయాత్ర

నవతెలంగాణ-గజ్వేల్



తెలంగాణ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల నుంచి ప్రారంభమై పోలీసులు అరెస్టు చేసిన తర్వాత విడుదలై రాత్రంతా పాదయాత్ర కొనసాగిస్తూ రెండో రోజు గజ్వేల్‌కు చేరుకుంది. తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర కొనసాగింది. ఈ పాదయాత్ర సిద్దిపేట జిల్లా కోయినపల్లి వెంకటేశ్వర స్వామి టెంపుల్ వరకు కొనసాగుతుందని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ వర్కింగ్ చైర్మన్ డాక్టర్ ఎం. రామేశ్వరరావు, తెలంగాణ యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ తెలిపారు. 80 రోజుల నుంచి కూడా విశ్వవిద్యాలయాలలో అనేక రకాలుగా ధర్నాలు పోరాటాలు సదస్సులు నిర్వహిస్తున్నా రెగ్యులరైజ్ చేయకపోవడంతో పాదయాత్ర ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ కో- చైర్మన్లు జరుపుల చందులాల్, డాక్టర్ హరీష్, డాక్టర్ రవీందర్ రెడ్డి, డాక్టర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

పోరాటాల ఉధృతానికి కార్యాచరణ

- తలకిందులుగా నిల్చుని నిరసన తెలిపిన గ్రామపంచాయతీ కార్మికులు

నవతెలంగాణ-కొండపాక



జిపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన సమ్మె శుక్రవారంతో 30వ రోజుకు చేరుకున్న సందర్భంగా కొండపాక మండల పంచాయతీ కార్మికులు తల కిందికి కాళ్లు పైకి నిలబడి నిరసన తెలిపారు. ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసి గుర్తింపు కార్డులు ఇఎస్ఐ,పిఎఫ్ ప్రమాద బీమా, తదితర సమస్యలు పరిష్కరించాలి సిఐటియు మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య డిమాండ్ చేశారు. బాల్ నర్సయ్య మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించకపోతే7న రస్తారోకో 8,9,10 కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిగే మహాపడావోలో గ్రామపంచాయతీ కార్మికులు భాగస్వాములు కావాలని,11 12 తేదీలలో కార్మికులు చేస్తున్న సమ్మెకు సహకరించాలని ప్రజలకు,ప్రజా,ప్రతినిధులకు ఇంటింటికి కరపత్రాల పంపిణీ ఉంటుందని,13,14 మండల కేంద్రాల్లో రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించాలని 15వ తేదీన స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సమ్మె శిబిరం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ చేయాలని, మాకు స్వాతంత్రం రాలేదా?మాకీ బానిస తత్వం ఎందుకు? సమ్మెను విరమింప చేసే బాధ్యత ప్రభుత్వానికి లేదా? అని ప్రశ్నించారు. పదిహేను వరకు సమస్యలు పరిష్కరించకపోతే గ్రామాలలో నీళ్ల కరెంటు కూడా బందు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆరుట్ల నర్సింలు నాయకులు సాయికుమార్ రవి రాజు నర్సింలు యాదయ్య మల్లేశం లక్ష్మి బాలవ్వ మల్లవ్వ నరసవ్వ నాగరాణి లచ్చవ్వ మణెమ్మ నాగవ్వ వజ్రవ్వ పుష్ప రజిత తదితరులు పాల్గొన్నారు

కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో స్వీపర్ పోస్టుల ఖాళీ

నవతెలంగాణ ములుగు

కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో ఒక స్వీపర్ పోస్టు ఖాళీ ఉన్నదని శుక్రవారం కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ అరుణ తెలిపారు. స్వీపర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవలసిన వారు తునికి బొల్లారం కేజీబీవీ పాఠశాలలో ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తులు చేసుకోవాలని ,విద్యా అర్హత ఏడవ తరగతి పాసై ఉండాలని వారు తెలిపారు. దరఖాస్తులకు ఆఖరి తేదీ నవంబర్ 10వ తారీఖు వరకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు

రైతుల సంక్షేమానికి కేసీఆర్ నిరంతర కృషి

- హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస సుభాష్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస సుభాష్ అన్నారు. రైతు రుణమాఫీ నిర్ణయాన్ని హర్షిస్తూ శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఎదుట బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల హామీగా ఉన్న రైతు రుణమాఫీ తో పాటు మిగిలిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతు బీమా, నిరంతర విద్యుత్తు సీఎం కేసీఆర్ అందిస్తున్నారని పేర్కొన్నారు .విత్తనాలు ఎరువుల కొరత లేకుండా చూస్తున్నారని, రైతుల భూములకు ధరణి వెబ్సైట్ ద్వారా రక్షణ కల్పిస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడబోయిన రజనీ తిరుపతి రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వంగ వెంకట్రాంరెడ్డి,, సర్పంచ్ లు ,ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు సీఎం కేసీఆర్



నవతెలంగాణ-నంగునూరు

రైతులకు పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రైతుల పాలిట వరంగా, రైతు బాంధవుడిగా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అహర్నిశలు కృషి చేస్తున్నారని రైతు బంధు సమితి మండల అధ్యక్షులు బద్దిపడగ కిష్టారెడ్డి అన్నారు. శుక్రవారం నంగునూరు మండలంలోని అక్కెనపల్లి గ్రామంలో లక్ష రూపాయల రైతు పంట రుణ మాఫీ పట్ల రైతులు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేయడం జరుగుతుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. లక్ష రూపాయల పంట రుణ మాఫీని ప్రకటించడం పట్ల సిఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు లకు రైతుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తిప్పని నాగేందర్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, నాయకులు గుడికందుల శ్రీనివాస్, సంద యాదగిరి, గొర్ల భిక్షపతి, ఆనందం, కృష్ణ, నాగరాజు, రాజు, రైతులు మోకు మహేందర్ రెడ్డి, తిప్పని చంద్రమౌళి, రఘుపతి, సాయిలు, పర్శరాములు, నర్సింలు, ఎల్లేషం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అన్ని పట్టణాలు సిద్దిపేటను అదర్శంగా తీసుకోవాలి

- చెత్తను తొలగిద్దాం, ఫ్రై డే డ్రై డే లో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్

నవతెలంగాణ-సిద్దిపేట



అన్ని పట్టణాలు సిద్దిపేటను అదర్శంగా తీసుకోవాలని, నడుస్తూ చెత్త ఏరుదాం కార్యక్రమం చాలా బాగుందని, శారీరక ఆరోగ్యంతో పాటు మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోగలుగుతామని అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ అన్నారు. శుక్రవారం పట్టణ 3 వ వార్డులో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, స్థానిక వార్డు కౌన్సిలర్ వంగ రేణుక-తిరుమల్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు, ఇతర కౌన్సిలర్లతో కలిసి ఆమె నడుస్తూ చెత్త ఏరుదాం కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి హరీశ్ రావు చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా పట్టణంలోని ప్రజలు ఆరుబయట చెత్త వేయడం తగ్గుతుందని అన్నారు. సిద్దిపేట పట్టణంలోని ప్రజలు చెత్తను మూడు రకాలుగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందజేయడం గొప్ప సంకల్పం అని చెప్పారు. సిద్దిపేట పట్టణంలో ఏ కార్యక్రమం తలపెట్టిన విజయం సాధించి మిగితా పట్టణాలకు అదర్శ%శీ%గా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని కూడా అన్ని పట్టణాలు స్ఫూర్తిగా తీసుకుంటారని చెప్పారు. మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు సిద్దిపేట పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రారంభించిన గొప్ప కార్యక్రమం నడుస్తూ చెత్తను తొలగిద్దాం కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆరుబయట చెత్త వేసే ప్రజలలో ఇప్పటికైనా చైతన్యం రావాలని సూచించారు. తల్లిదండ్రులు వారి వారి పిల్లలకు కూడా చిన్నతనం నుంచే మంచి అలవాట్లను నేర్పించాలని సూచించారు. ఫ్రై డే- డ్రై డే లో భాగంగా వార్డులో కలియతిరిగుతూ నీరు నిల్వ ఉన్న కులర్, టైర్ లలో, చెట్ల తొట్టిలలో నిల్వ ఉన్నటువంటి నీటిని తొలగించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, పట్టణ కౌన్సిలర్లు, కో-అప్షన్ సభ్యులు, మాజీ కౌన్సిలర్ మచ్చ వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోండి

- ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట



18 సంవత్సరాల నుండి న ప్రతి ఒక్కరూ ఓటర్ కార్డును నమోదు చేసుకున్నట్లు, డ్రైవింగ్ లైసెన్స్ కూడా తీసుకోవాలని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి యువతకు సూచించారు. దుబ్బాక నియోజకవర్గ యువతి యువకులకి ఉచిత లైసెన్స్‌లను తన సొంత ఖర్చులతో శుక్రవారం పట్టణంలోని ఆర్టీవో కార్యాలయంలో ఎంపీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు నియోజకవర్గం లోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో యువతకు ఉచితంగా లైసెన్స్ లు అందిస్తున్నామని తెలిపారు. యువత ముందుగా లర్నింగ్ లైసెన్సులు తీసుకొని తప్పనిసరిగా వాహనాలు నడిపి, లైసెన్సులు కూడా తీసుకోవాలని సూచించారు. లైసెన్సులు ఉంటేనే ఎప్పుడైనా ప్రమాదాలు జరిగినప్పుడు ఇన్సూరెన్స్ వర్తిస్తుందని, అందుకే ప్రతి ఒక్కరు కూడా లైసెన్సులు తీసుకోవాలని అన్నారు. దుబ్బాక నియోజకవర్గం లో చాలామంది పేదలు ఉన్నారని వారందరికీ కూడా తనవంతు సహాయంగా తన సొంత ఖర్చులతో లైసెన్సులను అందిస్తున్నట్లు తెలిపారు. దుబ్బాక నియోజకవర్గంలోని ధర్మాజీపేట, తుక్కపూర్, వెంకట్రావుపేట, లింగపూర్, గోవర్ధనగిరి, రుద్రారం, తొగుట, బండారుపల్లి, దుబ్బాక టౌన్ ల నుండి సుమారు 500 మంది యువత యువకు లు లైసెన్స్ ల కోసం శుక్రవారం ఆర్టీవో కార్యాలయానికి వచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, ఆర్టీవో కార్యాలయం నెంబర్ ఇర్షద్ హుస్సేన్, కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్, జిల్లా ఆర్టీవో అధికారి దుర్గాప్రసాద్, అధికారులు జనార్ధన్, శ్యామ్, సిబ్బంది పాల్గొన్నారు.

చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం చలో కలెక్టరేట్



నవతెలంగాణ-చేర్యాల

చారిత్రాత్మకంగా, రాజకీయంగా అన్ని అర్హతలున్న చేర్యాల ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జేఏసీ, అఖిలపక్షం ఆధ్వర్యంలో ఛలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించారు. చేర్యాల అంగడి బజారులోని అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాల వేసి బైక్ ర్యాలీగా కలెక్టర్ కార్యాలయం వరకు బయలుదేరారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ చేర్యాల ప్రాంత ప్రజల చిరకాల కోరికైన రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకై గత నాలుగు సంవత్సరాలుగా అనేక ఉద్యమాలు చేస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని,ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చేర్యాల ను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు.

ఎస్సై లేక వెలవెలబోతున్న మద్దూరు పోలీస్ స్టేషన్

- ఫిర్యాదారుల తీవ్ర ఇబ్బందులు

నవతెలంగాణ-మద్దూరు




మద్దూరు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఎస్సై లేకపోవడంతో పోలీస్ స్టేషన్ వెలవెలబోతుంది. వారం రోజుల క్రితం మద్దూరు ఎస్సైగా విధులు నిర్వహించిన నారాయణగౌడు చిన్న శంకరంపేట కు బదిలీపై వెళ్లడంతో అప్పటినుండి కొత్త ఎస్సైని ఉన్నతాధికారులు కేటాయించకపోవడంతో పోలీస్‌స్టేషన్ వెలవెల పోతోంది. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదారులు ఎస్సై లేకపోవడంతో తమ సమస్య పరిష్కరించేది ఎవరని ఆవేదన చెందుతున్నారు. గత మూడు సంవత్సరాల క్రితం ఇలాగే మద్దూరు పోలీస్‌స్టేషన్‌కు ఎస్సై లేకపోవడంతో ప్రొబేషనరీ ఎస్ఐలతో ఏఎస్ఐ లతో పోలీస్ స్టేషన్ కార్యకలాపాలు నిర్వహణ చేశారు. మద్దూరు పోలీస్ స్టేషన్ సిద్దిపేట జిల్లాకు మారుమూల ప్రాంతంగా ఉండడంతో ఇక్కడికి ఎస్సైగా రావడానికి ఎవరు సుముఖత చూపడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు. మద్దూరు మండలం నుండి నూతనంగా దూల్మిట్ట మండలం ఏర్పడడంతో రెండు మండలాలకు మద్దూరు పోలీస్‌స్టేషన్ ఒకటే కావడంతో ఫిర్యాదుదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సిద్దిపేట జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు ప్రభుత్వం పట్టించుకొని సిద్దిపేట జిల్లాకు మారుమూల ప్రాంతంగా ఉన్న మద్దూరు పోలీస్ స్టేషన్ లో ఎస్సైని నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు

ఎన్నికల జిమ్మిక్కుల కోసం తాయిలాలు

నవతెలంగాణ-నంగునూరు

ఎన్నికల ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ చేతివృతుల వారికి లక్ష రూపాయల సహాయం, మైనార్టీలకు లక్ష రూపాయల సహాయం, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు, రైతు రుణమాఫీ ప్రకటించడం ఎన్నికల జిమ్మిక్కుల కోసమేనని వైఎస్సార్ టీపీ మండల కన్వీనర్ ఎం.డీ.ఇమ్రాన్ ఆరోపించారు. శుక్రవారం నంగునూరులో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు తాయిలాలు అందించి ఓట్లు దండుకొని ఎన్నికలు లబ్దిపొందేందుకే చేస్తున్న ప్రభుత్వ విధానాలను ప్రజలు గ్రహిస్తున్నారని తెలియ జేశారు.గత ఎన్నికల ముందు ప్రకటించిన రైతు రుణమాఫీ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో మాఫీ ప్రకటన చేసి రైతులకు ఏదో మేలు చేస్తున్నామని గొప్పలు చెప్పడం కాదని నిజంగా రైతుల మీద ప్రేమ ఉంటే రైతులు మిత్తీలు ఎంతకట్టారో తెలుసుకొని వాటిని కుడా మాఫీ చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో అందరికి మేలు చేస్తామని చెప్పి గద్దె నెక్కిన ప్రభుత్వం గద్దెదిగే సమయంలో ఏదో చేస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చిన మాటను మరిచి పోయి కుటుంబానికి అర్హులైన వారికి లక్ష రూపాయలు ఇచ్చి మైనార్టీలకు మోసం చేయాలని చూస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటివరకు నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో డబుల్ బెడ్ రూం నిర్మాణాలే లేవని ఆరోపించారు. ఎన్నికల ముందు గృహలక్ష్మీ పేరిట ఇల్లు నిర్మించేందుకు స్వంత స్థలంలో నిర్మాణానికి 3లక్షలు అంటూ ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ మాటలను నమ్ముకొని పాత ఇండ్లు కూల్చుకొని పరిస్థితి ఏర్పడిందన్నారు.ఇప్పటికే కూల్చుకున్న స్థలాల్లో నిర్మాణాలు మొదలు పెట్టుకుంటే ఎన్నికల లోపు బిల్లులు వచ్చే పరిస్థితులు ఉండవని ప్రజలు గ్రహించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు బడె అశోక్, బడుగు సదానందం, నవీన్, గోనెపల్లి శ్రీనివాస్ గౌడ్, పాలెపు కనకయ్య గౌడ్, కె. సత్తిరెడ్డి, బోజు రాములు తదితరులు పాల్గొన్నారు.

రైతుల ముఖాల్లో సంతోషం నింపడమే కేసీఆర్ లక్ష్యం



నవతెలంగాణ-దుబ్బాక

రైతుల ముఖాల్లో సంతోషం నింపడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని, రూ.1 లక్ష రుణమాఫీ అన్నదాతలకు తీపి కబురు వంటిదని పిఏసిఎస్ చైర్మన్ శేర్ల కైలాష్ కొనియాడారు. దుబ్బాక పట్టణ కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద సీఎం కేసీఆర్,జిల్లా మంత్రి హరీష్ రావు,మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి లతో కూడిన ఫ్లెక్సీ కి పిఎసిఎస్ చైర్మన్ కైలాష్, వైస్ చైర్మన్ కాల్వ నరేష్, డైరెక్టర్లు, రైతులు, బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి క్షీరాభిషేకం చేశారు.ఏఎంసి చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ,మున్సిపల్ కౌన్సిలర్లు,కో-ఆప్షన్ సభ్యులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,పలువురు పాల్గొన్నారు.

నూతన తహసీల్దారుగా వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-బెజ్జంకి



నల్లా వెంకట్‌రెడ్డి నూతన తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండల తహసీల్దారుగా వెంకట్ రెడ్డి బాధ్యతలు నిర్వర్తిస్తూ బదిలీపై వచ్చి బెజ్జంకి మండలం వచ్చారు. సిబ్బంది పుష్పగుచ్ఛంతో ఘన స్వాగతం పలికారు.



గ్రామాలభివృద్ధికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-న్యాల్‌కల్

గ్రామాలభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తున్నదని న్యామతబాద్ సర్పంచ్ నల్ల సరిత దేవదాస్ అన్నారు. న్యామతాబాద్ గ్రామ పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం రూ.20 లక్షల నిధులతో 400 మీటర్ల సీసీరోడ్డు పనులను గ్రామ సర్పంచ్ నల్ల సరిత దేవదాస్ గ్రామ నాయకులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ప్రజలకు సీసీ రోడ్లతో ఇబ్బందులు దూరమయ్యాయన్నారు. సీసీరోడ్లతోనే గ్రామపంచాయతీలు మరింత అభివృద్ధి చెందు తున్నాయని సర్పంచ్ అన్నారు. న్యామతబాద్‌లో సీసీరోడ్ల ప్రారంభంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తుల సహకారంతో మరింత అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తున్నానని సర్పంచ్ అన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మల్లికార్జున్, గ్రామ నాయకులు అప్పారావు పాటిల్, రాంరెడ్డి, నరసప్ప, పాండు పటేల్, సిద్దయ్య స్వామి, చంటి, శ్రీశైలం, రామ్ రెడ్డి, వార్డ్ మెంబర్లు ఉన్నారు.



మినీ పల్లె ప్రకృతి వనాల పరిశీలన

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని గడ్డపోతారం, అలీనగర్ గ్రామాల్లో గల మినీ పల్లె బృహత్ ప్రకృతి వనాలను జిన్నారం మండలాభివృద్ధి అధికారి రాములు శుక్రవారం సందర్శించారు. మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న గుంతల పనులను పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాములు, ఎంపీఓ సంతోష్ కుమార్, ఏపీవో, టీఏ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ బూత్‌లను పరిశీలించిన ఎస్సై

నవతెలంగాణ-న్యాల్‌కల్

రాబోయే అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా జిల్లా అధికారుల ఆదేశాలతో మిర్జాపూర్ (బి) ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ బూత్‌ను హద్నూర్ ఎస్సై రామా నాయుడు ముందుస్తుగా శుక్రవారం పరిశీలించారు. ఎన్నికలకు పోలింగ్ బూత్‌లు ఎన్ని ఉన్నాయి.. విద్యుత్తు, ప్రహరీ గోడ తగు సౌకర్యాలు ఉన్నాయో లేదో తెల్సుకున్నారు.

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని ఖేడ్ ఇంచార్జి ఏడీఏ శంకర్ రైతులకు సూచించారు. 18 నుంచి 59ఏండ్ల మధ్య ఉన్నవారు అర్హులన్నారు. ఈ దరఖాస్తులకు నేడే(శనివారం) చివరి రోజని.. కాబట్టి అర్హులందరూ వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

ఉద్యానవన పంటలు లాభదాయకం



నవతెలంగాణ-జిన్నారం

ఉద్యానవన పంటలు రైతులకు లాభదాయకంగా ఉంటాయని ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖ, జిన్నారం మండల అధికార యంత్రాంగం, మండల ప్రజా ప్రతినిధులు రైతులకు సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద జిన్నారం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ంగా శుక్రవారం రైతులకు ఉద్యానవన శాఖ వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు ఎన్ఆర్ఈజీఎస్, రైతు బృంద ాలకు ఓ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ పంటలతో పాటు ఇతర ఉద్యాన వన పంటలపై రైతాంగం ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మ గోని రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులు గంగు రమేష్, ఎంపీ డీవో రాములు, జిన్నారం మండల వ్యవసాయ అధికారి రవీంద్రనాథ్ రెడ్డి, ఉద్యాన వన శాఖ అధికారి శైలజ, సోలక్ పల్లి సర్పంచ్ దాసరి శ్రీకాంత్‌రెడ్డి, వివిధ వ్యవసాయ అనుబంధ శాఖల అధికాంఽలు, రైతు సమన్వయ సంఘాల ప్రతినిధులు పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కారించాలని సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్. చిరంజీవి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం నారాయణఖేడ్‌లో ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం చిరంజీవి మాట్లాడుతూ..గత కొన్ని రోజులుగా పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తుంటే.. రాష్ట్ర ప్రభుత్వం పట్టనట్టు వ్యవహరించడం సరి కాదన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలన్నారు. జీవో నెంబర్ 51 రద్దు చేయాలని చిరంజీవి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు లక్ష్మణ్, శ్రీను, తుకారం, రాములు, సాయిలు, మొగులయ్య పెంట మ్మ సాయమ్మ, తుకారం, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



జిన్నారంలో డ్రై డేపై అవగాహన



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో డ్రై డేపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కోమల తారక్ బృందం, ఎంపీడీవో రాములు , గ్రామ పంచాయతీ సెక్రటరీలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది బృందాలు ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు చేపటా ్టరు. నీరు నిల్వ ఉండకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. స్టోరేజ్ వాటర్ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటి నిల్వలు ఉన్నట్లయితే లార్వా లాంటివి ఏర్పడి అనారోగ్య పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందన్నారు. డ్రై డే సందర్భంగా డ్రమ్ములు, ఇతరత్రాల్లో రోజుల తర్వాత నీరు ఉండకుండా వాటిని తొలగించి శుభ్రం చేయించారు.

సోలక్కపల్లిలో దళితబంధు పరిశీలన..

జిన్నారం మండలం సోలాక్‌పల్లి గ్రామంలో దళిత బంధు పథకం పై పరిశీలన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఎంపీడీవో రాములు తెలిపారు.

ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-హత్నూర

రెడ్డిపల్లి గ్రామంలో భక్త మార్కండేయ నూతన ఆలయ నిర్మాణానికి హత్నూర మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన పోతాగొని సురేష్ గౌడ్ తన వంతు సహాయ సహకా రంగా రూ.11,116విరాళం అందజేశారు. అనంత ్రరం ఆయన మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణానికి పూనుకోవడం మంచి పరిణామం అని భక్తి శ్రద్ధలతో ఆలయ నిర్మాణం అయ్యేవరకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు



నవతెలంగాణ-గుమ్మడిదల

అంగన్వాడీ పిల్లలకు తల్లిపాల ప్రాముఖ్యతను వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు గుమ్మడిదల మండలం అన్నారం గ్రామపంచాయతీలోని సుజాత టీచర్ అంగన్వాడీ కేంద్రంలో తల్లిదండ్రులతో తల్లిపాలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ కవిత మాట్లాడుతూ.. తల్లిపాల ప్రాముఖ్యతను ఎంత చెప్పుకున్నా తక్కువేనన్నారు. అంగన్వాడీ పిల్లలు పిల్లలకు ఎంతో శ్రేష్టకరమన్నారు. పౌష్టికాహారాన్ని అందించి పిల్లల ఎదుగుదలను ఎప్పటి కప్పుడు అంగన్వాడీ కేంద్రాల్లో పరిశీలించి ఏమైనా లోపాలు ఉంటే వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం తెలియజేసి వారిపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించే విధంగా చూస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ అంగన్వాడీ టీచర్స్, పిల్లల తల్లులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కమిషనర్‌ను సన్మానించిన కౌన్సిలర్

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ నూతన కమిషనర్‌గా ఇటీవలు బాధ్యతలు స్వీకరించిన సంగారెడ్డిని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి శుక్రవారం కమిషనర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 6వ వార్డులోని తాగు నీటి సమస్య పై కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారంలోని మున్సిపల్ తాత్కాలిక కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను రోజా బాల్‌రెడ్డి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మీ, సీఎం సహాయ నిధి చెక్కులను నేడు(శనివారం) పంపిణీ చేయనున్నట్టు మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి ఓ ప్రకటనలో కోరారు. పాలక వర్గ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.

సీఎం కేసీఆర్‌కు వెంకటేష్ గౌడ్ కృతజ్ఞతలు

నవతెలంగాణ-జిన్నారం



లక్ష రూపాయల రుణమాఫీ చేసిన సీఎం కేసీఆర్‌కు రైతాంగం తరపున పాదాభివందనాలంటూ బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు కష్టం నష్టం తెలిసిన ముఖ్యమంత్రి.. నాడు చెప్పిన మాట ప్రకారం 40 వేల పైచిలుకు రైతు కుటుంబాలకు రుణమాఫీ అమలు జరపడం సంతోషంగా ఉందన్నారు. 37వేల నుంచి 41 వేల మధ్యన ఉన్న రైతు రుణాల కు సంబంధించి గురువారం నాటికి రూ.167.59 కోట్లు చెల్లింపుల కోసం ఆర్థికశాఖ నిధుల విడుదలతో 44,870 మంది రైతులకు లబ్ది జరుగ ుతు ండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రుణమాఫీ ప్రకటనతో రైతుల్లో కొండంత ధైర్యం పెరిగి నేడు గ్రామ గ్రామాన కేసీఆర్‌కు, గులాబీ పార్టీకి ప్రజలు జేజేలు పలుకుతున్నారన్నారు.



రెండో విడత గొర్ల పంపిణీ

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని దోమడుగు గ్రామంలో శుక్రవారం రెండో విడత గొర్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఎనిమిది యూనిట్లుగాను ఒక్కొక్కరికి 20 గొర్లు, ఒక పొట్టేలును (యూనిట్ మొత్తం 21) ఎనిమిది మంది లబ్ధిదారులకు అంద జేశారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారిని డాక్టర్ అరుణ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ హుస్సేన్, సర్పంచ్ అబిశెట్టి రాజశేఖర్ ఉపసర్పంచ్ స్వరూప రామిరెడ్డి, వార్డు సభ్యులు, నాయకులు సద్ది విజయ భాస్కర్ రెడ్డి, మంగయ్య, శేఖర్, పద్మా రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, పెంటయ్య, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

30వ రోజుకు చేరిన జీపీ కార్మికుల సమ్మె



నవ తెలంగాణ- గజ్వేల్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె 30వ రోజుకు చేరుకుంది. శుక్రవారం గజ్వేల్ ఐఓసీ కార్యాలయం వద్ద గజ్వేల్ మండలం గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెలో సీఐటీయూ సిద్దిపేట జిల్లా నాయకులు వెంకట చారి మాట్లాడారు. నిత్యం గ్రామాలలో కార్మికులు చెత్తాచెదారం మలినాలు ఎత్తిపోస్తున్నారన్నారు. గత నెల రోజుల నుండి కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ తమ సమస్యలు పరిష్కరించాలని జీతాలు పెంచాలని అడుగుతుంటే జీతాలు పెంచాలంటే ప్రభుత్వానికి చేతులు రావడం లేదన్నారు. గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులు అధిక శాతం అట్టడుగు వర్గాల వారే అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి యూనియన్ నాయకులను చర్చలకు పిలవాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి బెజగామ స్వామి, నాంపల్లి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమా నమోదుకు 5 చివరి తేది



నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండల వ్యాప్తంగా రైతు బీమా నమోదు కార్యక్రమం జులై నెల 10వ తేదీ ప్రారంభం కాగా ఆగస్టు 5వ తేదీ వరకు నమోదు కార్యక్రమం ముగుస్తుందని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బీమా నమోదు చేసుకొని రైతులు రేపటి లోపు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి సంప్రదించి పేరును నమోదు చేసుకోవాలని తెలిపారు. మండలంలో కొత్తగా 1347 పట్టాదారు పాసు బుక్కు కలిగిన రైతులకు గాను ఇప్పటివరకు 617 రైతులు ఇంకా రైతు బీమా నమోదు చేసుకోలేదని వీరి పేర్లు జాబితా సంబంధిత గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రదర్శించడం జరిగిందన్నారు. అలాగే ఇంతకుముందే పట్టా పాస్ బుక్కు కలిగి ఏదైనా కారణాలవల్ల ఇప్పటివరకు రైతు బీమా నమోదు చేసుకోలేని 1230 మంది రైతులు కూడా ఆగస్టు 5వ తేదీ లోపు సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారులను కలిసి తమ పేర్లను రైతు బీమా కు నమోదు చేసుకోవాలని కోరారు.

సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్మన్



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ అడిషనల్ సీఐగా బాధ్యతలు తీసుకున్న రంగకృష్ణను గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎం సి రాజమౌళి మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆయనను కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకీయోద్దీన్, నాలుగో వార్డ్ కౌన్సిలర్ పంబాల అర్చన శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

నాయిబ్రాహ్మణులను కించపరిచిన జేసీ ప్రభాకర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి



నవ తెలంగాణ - దౌల్తాబాద్

ఆంధ్రజ్యోతి ఏబీఎన్ ఛానల్ యజమాని రాధాకృష్ణ సాక్షిగా ఓపెన్ హార్ట్ అనే కార్యక్రమంలో జేసీ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ నాయిబ్రాహ్మణులను కించపరిచే విధంగా మంగలోడా అని నాయిబ్రాహ్మణుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయటాన్ని సిద్దిపేట జిల్లా నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కొత్వాల్ యాదనరేందర్ తీవ్రంగా ఖండించారు. సభ్యత సంస్కారం లేకుండా మాట్లాడిన జెసిప్రభాకర్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ప్రభుత్వాలని డిమాండ్ చేశారు. నాయిబ్రాహ్మణులను కించపరుచుకుంటు జేసీ ప్రభాకర్ రెడ్డి అహంకారంతో కొవ్వెక్కి నోటికి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతూ నాయిబ్రాహ్మణ మనోభావాలను దెబ్బతీసారని, రెండు రాష్ట్రాల లోని ప్రభుత్వాలు వెంటనే స్పందించి జేసిపై చట్టపరమైన చర్యలు తీసుకొనకపోతే రెండు రాష్ట్రాల వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టు స్టే ఇవ్వడంపై హర్షం



నవతెలంగాణ-చేర్యాల


రాహుల్ గాంధీపై బీజేపీ నేతలు కుట్రపూరితంగా వేసిన కేసులో సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం పట్ల మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ సభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ దాకా చేపట్టిన భారత్ జోడోయాత్ర వల్ల ప్రజలలో వచ్చిన స్పందన చూసి ఓర్వలేక బీజేపీ నాయకులు రాహుల్ గాంధీని ఏ విధంగానైనా అడ్డుకుని పార్లమెంటుకు రాకుండా చేయాలని పన్నిన కుట్రలో న్యాయమే గెలిచిందన్నారు. న్యాయస్థానాల పట్ల పూర్తిగా నమ్మకం ఉందని, కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాలు అప్రజా స్వామికంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. దేశంలో శాంతి భద్రతలను కాపాడడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అనడానికి మణిపూర్ అల్లర్లే నిదర్శనమని, దేశంలో బీజేపీ మత తత్వ రాజకీయాలకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. మణిపూర్ లో సభ్యసమాజం తలదించుకునేలా సంఘటనలు జరుగుతుంటే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హెూం మంత్రి అమిత్ షా లు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. దేశ ప్రజలు సమయం కోసం ఎదురుచూస్తున్నారని, రానున్న ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీని రాష్ట్రంలో బీఆర్ఎస్ ను బొంద పెట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

గంజాయి అమ్ముతున్న వ్యక్తుల అరెస్ట్

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

గంజాయి అమ్ముతున్న వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిద్దిపేట వన్‌టౌన్ సిఐ వై.కృష్ణారెడ్డి తెలిపారు. సిద్దిపేట పట్టణంలోని ముస్తాబాద్ రోడ్ లోని చిన్న గుండవెళ్లి వెళ్లే చౌరస్తా వద్ద గురువారం రాత్రి ముగ్గురు వ్యక్తులు గంజాయి అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారంతో తనతో పాటు ఎస్ఐ నరసింహారావు తదితర సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లి రైడ్ చేసినట్లు తెలిపారు. ఆ రైడ్ లో గంజాయి అమ్ముతున్న పట్టణంలోని హనుమాన్ నగర్ కు చెందిన మోత వెంకటేష్, రాఘవేంద్ర నగర్ కు చెందిన మేక రాజు, వివేకానంద కాలనీకి చెందిన అంతగిరి సంజయ్ లను అదుపులోకి తీసుకొని విచారించామన్నారు. వారు గంజాయి అమ్ముతున్నట్లుగా ఒప్పుకున్నారని, వారి నుండి 940 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు.

గ్రామాలలో మొక్కల పంపిణీ



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని పందిల్ల, బల్లు నాయక్ తాండలో శుక్రవారం ఎంపీపీ లకావత్ మానస సుభాష్ ,సర్పంచ్ తోడేటి రమేష్ గ్రామంలో మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గ్రామలలో నాటిన మొక్కలను పరిరక్షించాల్సిన బాధ్యత గ్రామస్తులందరి పైన ఉందని అన్నారు. కార్యదర్శులు నజియా, శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన తాడేం లక్ష్మయ్యకు సిఎం సహాయనిధి రూ.60 వేల చెక్కును మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్, జడ్పీటీసీ యంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి,నేరుగా ప్రజల చేంతకు చేర్చుతున్న సిఎం కెసిఆర్, మంత్రి హరీశ్ రావు కు కృతజ్ఞతలు తెలియజేశారు.

జీపీ కార్మికులు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం



నవతెలంగాణ-నంగునూరు

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడం లేదని నిరసిస్తూ శుక్రవారం డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. నంగునూరు మండలం ప్రజా పరిషత్ కార్యాలయం ముందు జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె 30వ రోజుకు చేరుకుంది. నంగునూరు ఎంపీడీవో కార్యాలయం నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ప్లే కార్డులు చేతిలో పట్టుకుని, డప్పు చప్పులతో ర్యాలీగా వెళ్లారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి గ్రామపంచాయతీ కార్మికులు పూలమాలతో సత్కరించి వినతి పత్రం అందజేశారు. జిల్లా జేఏసీ నాయకులు దేవులపల్లి రాజమౌళి, జీడికంటి కనకవ్వ లు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు నెల రోజుల నుండి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేసినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు మొండి వైఖరి అవలంబిస్తుందన్నారు. కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని రాష్ట్రవ్యాప్తంగా సమ్మెను శాంతియుతంగా కొనసాగిస్తున్నామన్నారు. కార్మికులను పర్మినెంట్ చేస్తూ ఉద్యోగ భద్రత కనీస వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల ప్రధాన కార్యదర్శి చిట్యాల కనకయ్య, మండల ఉపాధ్యక్షులు పిల్లి రవీందర్, జీడికంటి కనుకవ్వ, మండల కార్యదర్శి బిళ్ళం బాలయ్య, పెర్మని పోచవ్వ, నీల కలవ్వ, శంకర్ నాయక్, జెపి.నర్సింలు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులను గోస పెట్టిన సీఎం చిత్ర పటానికి పాలా భిషేకాలా?

- నాలుగున్నరేళ్ల రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేశారు
- రైతులు కట్టిన వడ్డీలు ప్రభుత్వం చెల్లించాలి
- ఎన్నికలు ఉన్నాయనే రుణమాఫీ డ్రామా
- కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి



నవతెలంగాణ-తొగుట

నాలుగున్నరేళ్లుగా రైతులను గోస పెట్టిన సీఎం చిత్రపటానికి పాలా భిషేకం చేయడం సిగ్గు చేటని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ నాలుగున్నరెళ్ళుగా లక్ష వరకు ఉన్న పంట రుణాలను మాఫీ చేయకపోవ డం వల్ల రైతులు వడ్డీ కట్టలేక అప్పుల ఊబిలో కురుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.అసలు వడ్డీ కలిసి తడిసి మోపెడయ్యాయని వాటిని కటేం దుకు మరొకరికి వద్ద అప్పు చేయవలసిన దుస్థితి ఏర్పడిందని మండి పడ్డారు.బ్యాంకు అధికారులు పంట రుణం కట్టాలని రైతులపై ఒత్తిడి చేయడంతో వారు బ్యాం కులకు వెళ్ళడమే మానేశారని, బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న రుణమాఫీ రైతులు కట్టే వడ్డీలకు సరిపోవడం లేదని ఎద్దేవా చేశారు. పంట రుణాలు మాఫీ చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేసిన సీఎం కేసీఆర్ ప్రకటన లకే పాలాభిషేకాలు చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.ఇంతకాలం కాలయాపన చేసిన ముఖ్యమంత్రి కి నేడు రైతులు గుర్తుకు వచ్చారా అని ప్రశ్నించారు.ఎన్నికలను దృష్టిలో ఉంచుకొనే రైతులకు రుణ మాఫీ ప్రకటన చేసి, రైతుల పట్ల కపట ప్రేమను చూపిస్తున్నారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో కోసం మోస పూరిత వాగ్దానాలు చేసిన సీఎం కేసీఆర్ ను రైతులు నమ్మే పరిస్థితి లేదన్నారు. తెలంగాణ రైతులు కాంగ్రెస్ పక్షాన నిలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్ని కల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాదన్న సంకేతాలు రావడంతోనే రైతులను మచ్చిక చేసు కోవడం కోసం రుణమాఫీ డ్రామా చేస్తున్నాడని ఆరోపించారు. రైతుల ఆగ్రహం ముందు కేసీఆర్ డ్రామాలు సాగవని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రైతులకు రెండు లక్షల ఋణ మాఫీ చేస్తుందని తెలిపారు.

ముదిరాజ్ మహాసభ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

సిద్దిపేట జిల్లా ముదిరాజ్ మహాసభ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన జిల్లా అధ్యక్షులు యామ ధర్మా ముదిరాజ్ తెలిపారు. శుక్రవారం నియామక పత్రాలతో సిద్దిపేట పెద్దమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ఆధ్వర్యంలో సిద్దిపేట మహాసభ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా ఇట్టబోయిన శ్రీనివాస్, అధ్యక్షులుగా యామ ధర్మా ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా బర్ల మల్లికార్జున్, కార్యదర్శిగా కీసరి పాపయ్య, జికూరు వెంకటస్వామి, గౌరవ సలహాదారులుగా దుర్గం పరశురాములు, కార్యవర్గ సభ్యులుగా తోట్ల పరుశరాములు, నాయిని శేఖర్ ,నియోజకవర్గ యువత అధ్యక్షులుగా గాడిచర్ల సతీష్ ,కార్యదర్శిగా కొంతం శ్రావణ్ కుమార్ లతో పాటు మరికొంతమందిని కమిటీ సభ్యులుగా నియమిస్తూ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు ముదిరాజ్ మహాసభ ను మరింత ముందుకు తీసుకువెళ్తామని ముదిరాజుల కోసం తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు తమపై బాధ్యతలను ఉంచి జిల్లా కమిటీలో స్థానం కల్పించినందుకు ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ బండ ప్రకాష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

భవన నిర్మాణ రంగ కార్మికులకు టీ షర్ట్, హెల్మెట్ల పంపిణీ



నవతెలంగాణ కొండపాక

భవన నిర్మాణ సంస్థ కార్మికులకు టీ షర్టులు హెల్మెట్లను సిద్దిపేట జిల్లా సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఆరేపల్లి మహాదేవ గౌడ్ శుక్రవారం అందజేశారు. జాతీయ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో దుద్దెడ లో భవన నిర్మాణ కార్మికులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించిన ఆయన వారికి హెల్మెట్ లు అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో న్యాక్ శిక్షకులు బాలు, భవ నిర్మాణ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షులు చిలుముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


నేటితో ముగియనున్న రైతు బీమా గడువు



నవ తెలంగాణ- దౌల్తాబాద్

ప్రభుత్వం ఉచితంగా అందించే రైతు బీమా గడువు ఆగస్టు 5వ తేదీ సాయంత్రం లోపుగా వ్యవసాయ శాఖ అధికారులతో ఆన్లైన్ ద్వారా నమోదు చేయించుకోవాలని స్థానిక సర్పంచ్ అప్పవారు శ్రీనివాస్ అన్నారు. అనుకోకుండా కుటుంబ యజమాని మృతి చెందినట్లయితే వారి కుటుంబానికి ప్రభుత్వం ఉచితంగా ఐదు లక్షల రూపాయలను నామినీకి అందజేయడం జరుగుతుందని అన్నారు. దొమ్మాట రైతు వేదిక పరిధిలోని ప్రతి రైతు బీమాను చేయించుకొని ప్రభుత్వం అందించే పొందాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ క్షేత్రస్థాయి అధికారి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులకు అండ



నవతెలంగాణ మిరు దొడ్డి

ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటున్నారని ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి మండలం అల్వాల అందే కాసిలాబాద్ విరుద్దోడితోపాటు పలు గ్రామాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ చేయడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తూ తెలంగాణ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, సర్పంచ్ కిష్టయ్య, కోఆప్షన్ సభ్యులు ప్రసాద్ తోపాటు రైతులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు సీఎం కేసీఆర్



నవతెలంగాణ దుబ్బాక రూరల్

సీఎం కేసీఆర్ రైతు బాంధవుడని అచ్చుమాయ పల్లి గ్రామ ఉపసర్పంచ్ పర్స దేవరాజ్ అన్నారు. 2018 ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీకి తాజాగా లక్ష రూపాయల రుణమాఫీ ప్రకటనను హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం మండల పరిధిలోని పరశురాం నగర్ గ్రామంలో సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ల చిత్రపటానికి పార్టీ నాయకులు, రైతులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పర్స దేవరాజ్, వార్డు సభ్యులు తిరుపతి, బీఆర్ఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు రాజు, మాజీ ఉపసర్పంచ్ వెంకటయ్య రైతు సమన్వయ సమితి సభ్యులు రాములు గ్రామ యూత్ అధ్యక్షులు రజినీకాంత్ సోషల్ మీడియా అధ్యక్షులు రజిని కాంత్, సోషల్ మీడియా యూత్ కన్వీనర్స్ పర్స శంకర్, మధు, అంజనేయులు, శ్రీను, బీఆర్ఎస్ నాయకులు మల్లయ్య, బాలమల్లు కాశయ్య, ఎల్లం, మల్లయ్య, అశోక్, మహేష్ తదితరులు ఉన్నారు.

రైతన్నలు సీఎం కేసీఆర్‌కు అండగా నిలవాలి



నవతెలంగాణ-తొగుట

రైతు హితమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం కేసీఆర్‌కు రైతు సోదరులు వెన్నంటి నిలవాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు బోధనం కనకయ్య, ఎంపీటీసీ ల ఫోరం మండల అధ్యక్షుడు కంకణాల నర్సింలు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలం లోని జప్తి లింగారెడ్డి పల్లి, బండారు పల్లి,పెద్ద మసాన్ పల్లి,గణపూర్,గుడికం దుల,తుక్కాపూర్,తొగుట,లింగంపేట,వెంకట్రావు పేట,లింగాపూర్ గ్రామాలలో లక్షరుణ మాఫీ ప్రక టించడంతో రైతు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్,మంత్రి హరీష్ రావు,ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి చిత్ర పటాలకు రైతులతో కలిసి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లు సిలివేరి జ్యోతి మల్లారెడ్డి,శారదా రగోత్తం రెడ్డి,మెట్టు వరలక్ష్మి స్వామి,గంగని గళ్ళ మల్లయ్యమంగ రేణుకా నర్సింలు,పాతుకుల లీలదేవి వెంకటేశం,బిక్కనూరి రజిత శ్రీశైలం, ఎంపీటీసీ మష్టి సుమలత కనకయ్య,కొమ్ము శరత్,కన్నయ్య గారి కవిత హరికృష్ణ రెడ్డి, సూతరి లలిత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి



నవతెలంగాణ రాయపోల్

తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమం అభివృద్ధి కోసం వెనుక పథకాలను ప్రవేశపెట్టి రైతు ఎదుగుదలే లక్ష్యంగా సమాజంలో రైతు తల ఎత్తుకొని సగర్వంగా జీవించాలని సీఎం కేసీఆర్ పరిపాలన కొనసాగుతుందని రాయపోల్ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్, జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, రైతుబంధు మండల అధ్యక్షులు మున్న అన్నారు.రాయపోల్ మండల కేంద్రం రైతు వేదిక వద్ద రైతు రుణమాఫీ ప్రకటించడంతో సీఎం కేసీఆర్ మంత్రి హరీష్ రావు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి చిత్రపటాలకు శుక్రవారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రాయపోల్ సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు రంగారెడ్డి, గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు ఇప్ప దయాకర్, సత్యం, మహిళ నాయకురాలు బాలలక్ష్మి, ఆత్మ కమిటీ డైరెక్టర్లు మురళి,జగపతి రెడ్డి,నాయకులు మంజూరు,గణేష్, నాగులు,ప్రశాంత్, రఫీ,స్వామి, స్వామి, వెంకటరెడ్డి, లక్ష్మారెడ్డి,దేశమంత రెడ్డి, ప్రవీణ్,మహేష్, శ్రీనివాస గౌడ్,నర్సింలు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

హాఫ్ మారథాన్‌కు ఏర్పాట్లు పూర్తి



నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

ఈనెల 6న నిర్వహించే హాఫ్ మారథాన్ కు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సీపీ. ఎన్. శ్వేత తెలిపారు. శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మైదానంలో ఆఫ్ మారథాన్ రిజిస్ట్రేషన్ చేసుకున్న రన్నర్స్ కు ఆమె టీ షర్ట్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణకు వ్యాయామం నిత్యకృత్యంగా మారాలన్నారు. ఈ నెల 6న సిద్దిపేటలో హాఫ్ మారథాన్ ఫస్ట్ ఎడిషన్ రన్నింగ్ కార్యక్రమం లో భాగంగా హాఫ్ మారథాన్ లో పాల్గొనేందుకు 4వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. పెద్ద పెద్ద నగరాలలకే పరిమితమైన హాఫ్ మారథాన్ లాంటి కార్యక్రమాల నిర్వహణతో సిద్దిపేట పట్టణానికి గౌరవ ప్రదంగా ఉంటుందన్నారు. హాఫ్ మారథాన్ లో పాల్గొనే వారు ఆదివారం ఉదయం 5 గంటలకు డిగ్రీ కళాశాల గ్రౌండ్ లో హాజరు కావాలన్నారు. 10కే, 5 కే రన్ రంగనాయక సాగర్ కట్టపై ప్రారంభం అవుతుందన్నారు. హాఫ్ మారథాన్ కార్యక్రమాన్ని ప్లాస్టిక్ ఫ్రీగా చేపట్టబోతున్నట్లు తెలిపారు. హరిత, స్వచ్ఛ సిద్దిపేట కార్యక్రమాన్ని మరో లెవల్ కు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నట్లు సీపీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్ బీ సీఐ రఘుపతి రెడ్డి, రన్నర్స్ అసోషియోషన్ అధ్యక్షుడు బాపురెడ్డి, ప్రతినిధులు రాజు తదితరులు పాల్గొన్నారు.

కొండపాక ఇంచార్జ్ తహసీల్దార్‌గా నీలిమ

నవతెలంగాణ కొండపాక

కొండపాక తహసీల్దారుగా డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న నీలిమకు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న తహసిల్దార్ రామేశ్వర్ సిద్దిపేట కలెక్టరేట్ సూపరండెంట్‌గా బదిలీపై వెళ్లారు.

రైతు బాంధవుడు కేసీఆర్

నవ తెలంగాణ మిరు దొడ్డి

రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని గ్రంథాలయ డైరెక్టర్ బోయ శ్రీనివాస్ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బోయిరి స్వామి అన్నారు. శుక్రవారం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు రుణమాఫీ పున ప్రారంభించిన సందర్భంగా భూంపల్లి గ్రామంలో రైతులు హర్షాతిరేకలు వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో గ్రామ రైతులు మరియు రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బోయిని స్వామి ఉప సర్పంచ్ వడ్ల ప్రభాకర్ నాయకులు బోయ శ్రీనివాస్ ఎరుమని దుబ్బారాజం ఉల్లెంగ్గల నరేష్ పాపని సురేష్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

బండి సంజయ్, కిషన్‌రెడ్డి లను కలిసిన ఎంపీటీసీ



నవ తెలంగాణ-మద్దూరు

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన కరీంనగర్ పార్లమెంటు ఎంపీ బండి సంజయ్ కుమార్, కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిలను భువనగిరి పార్లమెంటు మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్‌తో కలిసి రేబర్తి వంగపల్లి గ్రామాల ఎంపీటీసీ కూరెళ్ళ రాజు గౌడ్ కలిసినట్లు తెలిపారు. బండి సంజయ్‌కి బిజెపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కిషన్ రెడ్డి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించినందుకు మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు.

ముదిరాజ్ సంఘ పటిష్టతకు కృషి

నవతెలంగాణ కొండపాక

ముదిరాజుల సంఘ పటిష్టతకు తన వంతు కృషి చేస్తానని సిద్దిపేట జిల్లా ముదిరాజ్ మహాసభ యువజన విభాగం అధ్యక్షుడిగా ఎన్నికైన తీగుల్ల సత్యం అన్నారు. యువజన విభాగం అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా సత్యం ను కుకునూరు పల్లి ముదిరాజ్ సంఘం నాయకులు శుక్రవారం ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ పిస్క అమరేందర్ , ముదిరాజ్ సంఘ నాయకులు ఈగ ప్రశాంత్, ఈగ సుభాష్, రిప్పల స్వామి, ఈగ తిరుపతి, ఈగ బిక్షపతి, కొంతం చంద్రం, సురేష్, చంద్రం, పిట్ల రమేష్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

నవ తెలంగాణ రాయపోల్

గ్రామాలలో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ స్వీయ నియంత్రణ పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకుంటే సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండవచ్చని రాయపోల్ యునాని వైద్యాధికారి డాక్టర్ షాదియా బేగం, ఆయుర్వేదిక్ వైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమారి అన్నారు. రాయపోల్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ఆయుష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో వర్షాకాలం సీజనల్ వ్యాధులపై వైద్య శిబిరం అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణంగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు దోమలు ఈగల ద్వారా సీజనల్ వ్యాధులు విష జ్వరాలు ఎక్కువగా వస్తుంటాయన్నారు.ప్రజలందరూ స్వచ్చందంగా ఎవరికివారు స్వీయ నియంత్రణ పాటించాలి. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సమతుల్య పోషకాహారాన్ని తీసుకోవాలన్నారు. వేడి చేసి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. వేడి వేడి ఆహార పదార్థాలను భోజనంలో తీసుకోవాలన్నారు. అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకుంటే ప్రాణాలు రక్షించుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఆయుర్వేదిక్ ఫార్మసిస్ట్ లింగం, నరేష్, విగ్నేశ్వరీ, రాజు, ఆశ కార్యకర్తలు భాగ్యలక్ష్మి, రజిత, యాదమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగితే సహించేది లేదు

నవతెలంగాణ జగదేవపూర్

శాంతి భద్రతలకు విఘాతం కలిగితే సహించేది లేదని సీఐ జానకిరామ్ అన్నారు. జగదేవపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ చంద్రమోహన్‌తో కలిసి ఆయన శుక్రవారం మాట్లాడుతూ యువత మంచి మార్గంలో నడిచినపుడు దేశంతో పాటు రాష్ట్రం ఆ గ్రామం బాగుపడుతుందని తెలిపారు. ఎవరైనా సంఘ విద్రోహానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. అంతరం పోలీస్ స్టేషన్లో గల రికార్డులను పరిశీలించరు.

రైతు బాంధవుడు కేసీఆర్

నవతెలంగాణ కొండపాక

రైతును రాజుగా చేయడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నాడని రైతుబంధు సమితి స్టేట్ కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్ అన్నారు. శుక్రవారం కొండపాక మండలం దుద్దెడలో టిఆర్ఎస్ అధ్యక్షుడు నూనె కుమార్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రుణమాఫీ ప్రకటనతో ఎంతోమంది రైతులకు ఊరట లభించింది అన్నారు. రైతుల కోసం రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్తు, ధరణి తో పాటు రైతు రుణమాఫీ చేస్తున్నామని తెలపడంతో రైతుల పట్ల ఉన్నటువంటి విశ్వసనీయత ప్రజల్లో స్పష్టమైందని తెలిపారు. రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన ఘనత కెసిఆర్ కే దక్కిందన్నారు.

గజ్వేల్ బీఎస్పీఇన్చార్జిగా వినోద్ కేతోజీ

నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గ బీఎస్పీఇంచార్జి గా బాధ్యతలు తీసుకున్న వినోద్ కేతోజీని సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మోహన్ నియమించారు. కార్యక్రమాలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగంపల్లి యాదగిరి, జిల్లా ఈఛార్జ్ దేగల వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు కాటికెలా ఓంప్రకాష్, జిల్లా కార్యదర్శి కొండనొల్ల నరేష్ గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు గూడూరి కరుణాకర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కనుగుల రమణకార్, కోశాధికారి మొండి కరుణాకర్ పాల్గొన్నారు.

ఇప్పటికైనా రైతు రుణమాఫీ గుర్తుకు రావడం సంతోషకరం

నవ తెలంగాణ-దౌల్తాబాద్

ఎన్నికలు సమీపిస్తున్న వేళైనా సీఎం కేసీఆర్‌కు రైతు రుణమాఫీ గుర్తు రావడం సంతోషమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాజా మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ 36 వేలలోపు బకాయిలు ఉన్న రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. విడతల వారిగా రైతు రుణమాఫీ చేస్తామని గత ఎన్నికల్లో ప్రకటించారని ఆ విధంగా ఇప్పటికే రైతు రుణమాఫీ పూర్తి కావాలన్నారు. రుణమాఫీ లేట్ కావడం వల్ల వడ్డీ పెరిగిందని రుణమాఫీ మొత్తం వడ్డీకే సరిపోతుందని తెలిపారు. అన్ని సబ్సీడీలు ఎత్తేసి రైతు బంధు మాత్రమే ఇస్తున్నారని అన్నారు. ఆగష్టు వచ్చినా 6 ఎకరాల పైబడిన వారికి రైతు బంధు రాలేదన్నారు. వాయిదా పద్ధతిలో కాకుండా ఏక కాలంలో రైతు రుణమాఫీ చేయాలని ఎమ్మెల్సీ డిమాండ్ చేశారు.కొద్ది రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని ఆ తర్వాత రుణమాఫీ చేస్తామని దాటవేసే అవకాశం లేకపోలేదన్నారు. రైతుల నమ్మకాన్ని కేసీఆర్ కోల్పోయారన్నారు. కేసీఆర్ బాండ్లను, చెక్కులను ఎవరూ నమ్మరని తెలిపారు. దళితబంధు అందరికీ ఇవ్వకుండా దళితులను కేసీఆర్ మోసం చేసారని మండిపడ్డారు. బీసీబంధుకు నిధులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. అలాగే ముస్లింబంధు ఏమైందని నిలదీశారు. కేసీఆర్ మోసం చేయని వర్గం లేదన్నారు. కేసీఆర్ ప్రకటనలు చేయడం కాదు ఆచరణ కావాలని హితవుపలికారు. ఆర్టీసీని ప్రభుత్వంలో ఎలా కలుపుతారని కేసీఆర్ అన్నది వాస్తవం కాదా అని ఆర్టీసీ ఉద్యోగులకు పెన్షన్ పథకం కావాలన్నారు.

వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

నవ తెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం అధిక శ్రావణమాసం, సంకష్టహర చతుర్థి సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞపూర్ ఆర్యవైశ్య మహిళా విభాగం, వాసవి మిత్ర బృందం ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృత అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి,33 రకాలకు పైగా ప్రసాదాలు సమర్పించి అమ్మవారికి వడి బియ్యం సమర్పించారు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి స్తోత్రం పారాయణం చేసి ఆలయ పూజారి శంకర్ పంతులు దంపతులను సన్మానించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

దౌల్తాబాద్‌లో కేసీఆర్ కు పాలాభిషేకం

నవ తెలంగాణ- దౌల్తాబాద్

రైతు రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా మండల కేంద్రమైన దౌల్తాబాద్, గాజులపల్లి తదితర గ్రామాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర్ రావు చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం చేశారు. వార్డు సభ్యులు పంజ సత్యపాల్, ముఖ్యర నరసింహులు, యూత్ అధ్యక్షులు కొల్లూరి నిఖిల్ రెడ్డి గ్రామ రైతులు, పాల్గొన్నారు

పెద్దగుండవెల్లిలో పన్యాల శ్రావణ కుమార్‌రెడ్డి పర్యటన

నవతెలంగాణ దుబ్బాక రూరల్

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని పెద్దగుండవెల్లి గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పన్యాల శ్రావణ కుమార్ రెడ్డి పర్యటించారు. తొలుత గ్రామంలోని ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తదనంతరం గ్రామంలోని ఎస్సీ కాలనీలో ప్రజలు ఎదర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని వారికి ఈ సందర్భంగా శ్రావణ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. అంతక ముందు గ్రామంలో డబుల్ బెడ్రూమ్ ఇల్లు నిర్మించి యేళ్లు గడుస్తున్నా పేద ప్రజలకు అందలేదని , రోడ్లు, మురికి కాలువలు, సరిగా లేవని కాలనీ వాసులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పన్యాల వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ పెద్దగుండవెల్లి చంద్రి సంజీవరెడ్డి,డీసీసీ జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్ రెడ్డి,వెంకట్ రెడ్డి,అందె రాజిరెడ్డి, రవీందర్ రెడ్డి,భాస్కర్, శ్రీనివాస్, ఎల్లం ఉన్నారు.

సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి

నవతెలంగాణ దుబ్బాక రూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తూ రైతుల పక్షపాతిగా కేసీఆర్ సర్కార్ వ్యవహరిస్తుందని బీఆర్ఎస్ పార్టీ తిమ్మాపూర్ గ్రామాధ్యక్షుడు పాపగారి శ్రీనివాస్, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు సైదుగారి ఎల్లం, రైతులు వెంకటరత్నం అన్నారు. శుక్రవారం దుబ్బాక మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో రైతు రుణమాఫీ పై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్, మంత్రి తన్నీరు హరీష్ రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిల చిత్ర పటానికి ఎంపీటీసీ రామవరం మాధవి, జెడ్పీటీసీ కడతల రవీందర్ రెడ్డి, పద్మనాభుని పల్లి గ్రామ సర్పంచ్ పర్శరాములు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు టీ.రంగారెడ్డి, గ్రామ రైతులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ, ఎంపీటీసీ మాట్లాడుతూ 2018 ఎన్నికల్లో రైతులకు ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని ఇచ్చిన హామీని సీఎం కేసీఆర్ నెరవేర్చారని అన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో వ్యవసాయం పండుగలా మారిందన్నారు కార్యక్రమంలో పార్టీ నాయకులు పర్శా రాములు, శ్రీనివాస్,నారాయణ, వధర్ రహిమన్, జోరబంతల బాబు, ఇంద్రా రెడ్డి, పరమేష్, మహేందర్ శ్రీనివాస్ ,పస్తం సత్తయ్యరైతులు వెంకట రత్నం, పేదొల్ల లచ్చయ్య ఆగం రెడ్డి, బిక్షపతి, పైసొద్దిన్ ఉన్నారు

మద్యం షాపులకు టెండర్లు ఆహ్వానం

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని 16 మద్యం షాపులకు నూతన టెండర్లను ఆహ్వానిస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని శుక్రవారం చేర్యాల ఎక్సైజ్ సిఐ మహేంద్ర కుమార్ తెలిపారు. ఈ టెండర్లలో గౌడ సామాజిక వర్గానికి నాలుగు, ఎస్సీ సామాజిక వర్గానికి మూడు, జనరల్ కేటగిరీకి తొమ్మిది షాపులు కేటాయించినట్లు తెలిపారు. రిజర్వేషన్ల వారీగా చేర్యాల పట్టణంలో షాప్ నెంబర్ 1 జనరల్, షాప్ నెంబర్ 2 ఎస్సీ, షాప్ నెంబర్ 3 జనరల్, షాప్ నెంబర్ 4 జనరల్, షాప్ నెంబర్ 5 గౌడ, షాప్ నెంబర్ 6 జనరల్, కుకునూరు పల్లి మండల కేంద్రంలో షాప్ నెంబర్ 1 గౌడ, షాప్ నెంబర్ 2 ఎస్సీ, కొండపాక మండలం లోని దుద్దెడ గ్రామంలో షాప్ నెంబర్ 1 జనరల్, షాప్ నెంబర్ 2 గౌడ, మద్దూరు మండల కేంద్రంలో షాప్ నెంబర్ 1 జనరల్, షాప్ నెంబర్ 2 జనరల్, దూలిమిట్ట మండల కేంద్రంలో షాప్ నెంబర్ 1 జనరల్, షాప్ నెంబర్ 2 ఎస్సీ, కొమురవెల్లి మండల కేంద్రంలో షాప్ నెంబర్ 1 గౌడ, షాప్ నెంబర్ 2 జనరల్ పై విధంగా రిజర్వేషన్ల ఉన్నాయని తెలిపారు.ఈ నెల 4 నుండి 18 వరకు జిల్లా కేంద్రం సిద్దిపేటలోని ఎక్సైజ్ కార్యాలయంలో దరఖాస్తులు తీసుకుంటారని, 21న, సిద్దిపేటలోని విపంచి కళానిలయంలో డ్రా పద్ధతిలో వైన్స్ షాపులు కేటాయిస్తారని తెలిపారు.

వైన్ షాపులకు రిజర్వేషన్ల ఖరారు

నవ తెలంగాణ కొండపాక

నూతన ఎక్సైజ్ పాలసీ భాగంగా చేర్యాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 16 మద్యం షాపులకు రిజర్వేషన్లను నిర్ణయించినట్లు ఎక్సైజ్ సీఐ మహేందర్ తెలిపారు. రిజర్వేషన్ లో భాగంగా గౌడ సామాజిక వర్గనికి 04 మద్యం దుకాణాలు, ఎస్ సి సామాజిక వర్గనికి 03 మద్యం దుకాణాలు కేటాయించబడినాయని మిగతా 09 మద్యం దుకాణాలు జనరల్ కి కేటాయించబడినట్లు తెలిపారు. కుకునూరుపల్లి 1 గౌడ సామాజిక వర్గానికి ఇక్కడనే రెండోది ఎస్సీ సామాజిక వర్గానికి, దుద్దడలోని ఒకటవ వైన్స్ షాపు జనరల్ రెండోది గౌడ సామాజిక వర్గానికి కేటాయించినట్లు తెలిపారు.

హరిత వార్డుగా తీర్చిదిద్దుదాం



నవతెలంగాణ -దుబ్బాక

వార్డు ప్రజలు తమ ఇంటి ముందర, చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో విరివిగా మొక్కల్ని నాటాలని, దుబ్బాక మున్సిపాలిటీలోనే 'హరిత వార్డు'గా 8 వ వార్డును తీర్చిదిద్దాలని కౌన్సిలర్ దుబ్బాక బాలకృష్ణ గౌడ్ కోరారు. దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేటలో 8 వ వార్డు కార్యాలయం వద్ద ఇంటింటికి పూల మొక్కలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. 8 వ వార్డులో రోడ్లకు ఇరువైపులా మొక్కల్ని నాటడం తో పాటు వాటికి రక్షణ కంచెలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.బిఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు బి.నర్సింలు,నస్కంటి నరసింహులు గౌడ్,ఆర్సి తేజ పలువురున్నారు.

సీఐని కలిసిన బీఆర్ఎస్ నాయకులు రాజేశ్వరరావు



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని చేబర్తి గల గోదాముల ఇంచార్జి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సి. హెచ్.రాజేశ్వరరావు(రాజు రావు) శుక్రవారం గజ్వేల్ సీఐ రంగకృష్ణ గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. దాతర్‌పల్లి ఉపసర్పంచ్ స్వామి, గొడుగు రాజు, తోట యోగరాజ్ ,సి.హెచ్ మహేష్, కుమార్, రంగ నవీన్, కుమార్ గౌడ్,తదితరులున్నారు.

గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- పరిష్కరించకపోతే నీటిని, విద్యుత్ దీపాలను నిలుపుదల చేస్తాం
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య



నవతెలంగాణ-మర్కుక్

గ్రామపంచాయతీ కార్మికులను క్రమబద్ధీకరించాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన యెల్లయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మర్కుక్ మండల కేంద్రంలో కార్మికులు చేస్తున్న సమ్మె 30వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచకుండా కాలయాపన చేస్తూ ప్రభుత్వం వివక్ష పాటిస్తుందన్నారు. ప్రభుత్వం దిగిరాకపోతే మంచి నీటి సరఫరా,విద్యుత్ దీపాలను నిలిపి వేయమని హెచ్చరించారు. గ్రామపంచాయతీ కార్మికుల పోరాటంపై రాజకీయాలకతీతంగా రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల మద్దతు ఇవ్వాలని ప్రజా ప్రతినిధులు మద్దతు ఇవ్వాలన్నారు. గ్రామాలలో ఇండ్లలో పెరిగిపోయిన చెత్తను మురికి కాలువల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వేతన సమస్యను పరిష్కరించే విధంగా చొరవ చూపాలని అన్నారు .పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలతో ప్రస్తుతం వస్తున్న జీతాలు సరిపోక అప్పుల పాలు కావడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం అనేక గ్రామాల్లో 5000 నుంచి 8000 రూపాయలు మాత్రమే వేతనాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అనేక గ్రామాల్లో ఆరు నుంచి 8 నెలలుగా జీతాలు ఇవ్వడం లేదనన్నారు. 11వ పిఆర్సి ప్రకారం 19500 ఈఎస్ఐ పిఎఫ్ 10 లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు మల్లేశం ,వెంకటేష్ ,రవి, కుమార్ ,స్వామి ,అనిత, యాదమ్మ,తదితరులున్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని టిడిపి హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ బత్తుల శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం టిడిపి నాయకులు హుస్నాబాద్ ఆర్డిఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను, ఆస్తి నష్టపోయిన ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కోరారు. తొమ్మిది సంవత్సరాలుగా రైతులు నష్టపోతున్నారని తెలిసిన ప్రభుత్వం రైతులను ఆదుకోవడం లేదన్నారు. మండలంలోని చాలా గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారులన్నీ తెగిపోయాయని, దారులను వెంటనే బాగు చేయాలని అన్నారు . ఇళ్లు కోల్పోయిన వారికి ఆశ్రయం కల్పించేందుకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల,పట్టణ అధ్యక్షులు మామిడి తిరుపతి, వరయోగుల శ్రీనివాస్, కార్యదర్శులు బత్తుల శంకర్, బైరి శ్రీనివాస్, నాయకులు ఎండీ హసన్,ఆకుల వెంకటేష్ చల్లం వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ ఘనత కాంగ్రెస్ పార్టీదే

- సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

రైతులకు రుణమాఫీ చేయాలని కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఒత్తిడి తేవడంతోనే తెలంగాణ ప్రభుత్వం దిగి వచ్చిందని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్ లో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రెండుసార్లు అధికారం వచ్చిందని రైతుల రుణమాఫీ మాత్రం పట్టించుకోలేదని ఆయన అన్నారు. మూడోసారి అధికారంలోకి రావాలంటే రైతుల మన్నలు పొందాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రయత్నంలో భాగంగానే రుణమాఫీ చేస్తున్నారన్నారు. రుణమాఫీ చేయడానికి కాంగ్రెస్ పార్టీ గత తొమ్మిది సంవత్సరాలుగా అనేక పోరాటాలు చేసిందన్నారు. రైతులు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తున్నారని అన్నారు. అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరెడ్డి ఆధ్వర్యంలోనే రుణమాఫీ జరిగిందని తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత హామీ ఇచ్చి మర్చిపోయారన్నారు. ప్రభుత్వం మెడలు వంచి రుణమాఫీ చేసే విధంగా పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కృషి చేశారని ఆయన పేర్కొన్నారు. 2023 లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాయిని యాదగిరి, అంక్షారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నక్క రాములు, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేశంలో న్యాయం ఇంకా బతికి ఉందని నిరూపించిన సుప్రీం కోర్టు

- యూత్ కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్



నవతెలంగాణ- గజ్వేల్

సుప్రీంకోర్టు తీర్పుతో ప్రజాస్వామ్య బతికే ఉంది. అప్రజాస్వామికంగా కేంద్ర ప్రభుత్వం రాహుల్ గాంధీపై వ్యవహరించిన తీరును యావత్తు ఇండియా గమనించిందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దారు ఖాన్ అన్నారు. శుక్రవారం మాట్లాడుతూ రాహుల్ గాంధీ నప్రత్ కే బజార్ మే మహబ్బత్ దుకానం (విద్వేషపు మార్కెట్ లో ప్రేమ దుకాణం) తెరిచిన రాహుల్ గాంధీ పట్ల గొప్ప ఊరట ఇచ్చిన సుప్రీం కోర్టు తీర్పుతో పాటు దేశ ప్రజల మద్దతు చూసి బీజేపీ రాక్షక ప్రభుత్వానికి చెంప చెళ్లుమనిపించిందన్నారు. చెత్త కేసు పట్టుకొని రాహుల్ గాందీనీ పార్లమెంట్‌లో అడ్డుకున్న బీజేపీకి ఇప్పటికైనా బుద్ధి రావాలన్నారు. ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించాలని, లేనిపక్షంలో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

సమస్యలు మా దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తా

- మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణ ప్రజలు తమ సమస్యలను దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని ఐదో వార్డులో డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఇండ్ల మధ్య నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో ఆయిల్ బాల్స్, స్ప్రే లాంటి కార్యక్రమాలను మున్సిపల్ సిబ్బంది తో చేపట్టారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రజిత మాట్లాడుతూ ప్రజలందరూ తమ చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత రెడ్డి , కమిషనర్ రాజశేఖర్ , కౌన్సిలర్ భాగ్య రెడ్డి , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రవికుమార్, వార్డ్ ఆఫీసర్ సాదిక్, మెప్మా రిసోర్స్ పర్సన్ వాణిశ్రీ మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

16 మద్యం దుకాణాలకు నోటిఫికేషన్ విడుదల

నవతెలంగాణ-నంగునూరు

జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ సిద్దిపేట ఆదేశానుసారం 2023-2025 సంవత్సర నూతన మద్యం దుకాణాల టెండర్స్ కి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని హుస్నాబాద్ ప్రొహిభిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్. హెచ్.ఓ సీ.హెచ్. పవన్ తెలిపారు. హుస్నాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 16 మద్యం దుకాణాలు ఉన్నాయని చెప్పారు. 16 మద్యం దుకాణాలలో మూడు ఎస్సీ,మూడు గౌడ కులస్తులు,10 ఓపెన్ టూ ఆల్ రిజర్వేషన్ వర్తింస్తుందన్నారు. ఈ నెల 4 నుండి 18 వరకు దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల వారు డిస్టిక్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆఫీస్(డీపీఈఓ) సిద్దిపేట పేరిటా రెండు లక్షల డీడీ గాని, చాలన్ గాని సమర్పించాలన్నారు.ఇతర వివరాలకై హుస్నాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

కార్యకర్త కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 18 వ వార్డులో నివసిస్తున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు హంసరాజు కుటుంబాన్ని పరామర్శించిన అన్ని విధాలా ఆదుకుంటామని మున్సిపల్ చైర్మన్ ఎస్.సి. రాజమౌళి గుప్తా అన్నారు. ఇటీవలే హంసరాజు మన్మడికి బైక్ యాక్సిడెంట్ కావడంతో ఎడమ భుజం కళ్ళు ఫ్రాక్చర్ కావడం జరిగింది. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ ఎస్ సి. రాజమౌళి గుప్త బిఆర్ఎస్ కార్యకర్త అయిన హంసరాజు కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ, ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందజేస్తానని, ఆ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్,వినయ్, అనిల్, వార్డు ప్రజలు, పాల్గొన్నారు.

యాదవులను మోసం చేస్తున్న మంత్రి

- డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్



నవతెలంగాణ-సిద్దిపేట

ఎన్నికలు రాగానే యాదవులకు కల్లబొల్లి మాటలు చెప్పి, ఎన్నికల్లో గెలవగానే వారిని పట్టించుకోకుండా మంత్రి హరీశ్‌రావు మోసం చేస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ ఆరోపించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గొర్రెల పంపిణీ కోసం యాదవ సోదరులు డీడీ లు కట్టి 3నెలలు దాటినా ఇప్పటి వరకు ఎందుకు గొర్రెల పంపిణీ చేయడం లేదని మంత్రి సమాధానం చెప్పాలన్నారు . మిత్తిలకు తెచ్చి డీడీ కట్టితే యాదవులను పట్టించుకునే నాధుడే లేడని, కేవలం ఓట్లకోసం వాడుకుంటున్నారన్నారు. మంత్రి యదావులతో మీటింగ్స్ పెడుతూ గొర్రెల పంపిణీ అప్పుడు ఇప్పుడు అంటూ మాటలకే పరిమితం అయ్యాడు తప్ప , జిల్లాలో ఇప్పటి వరకు కేవలం 20శాతం మందికి కూడా ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నాడని మండిపడ్డారు. యాదవ ఫంక్షన్ హాల్ అభివృద్ధి కోసం రెండు కోట్ల రూపాయలు కేటాయించి ,అన్ని కుల సంఘాల ఫంక్షన్ హాల్ వలె అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిద్దిపేట నియోజకవర్గ యాదవ పంక్షన్ హల్ చిన్నకోడూరు డైరెక్టర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మీసం మహేందర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉప అధ్యక్షులు సంధబోయిన పర్శరామ్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉడుత జయంత్, ఎస్సీ సెల్ సిద్దిపేట మండల మాజీ అధ్యక్షులు గుండుకాడి నరేష్, సీనియర్ నాయకులు కనకయ్య, ఇరుమల్లా ఎల్లయ్య పాల్గొన్నారు.

మాట తప్పని కేసీఆర్ సాహసోపేతమైన నిర్ణయం

- మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



నవతెలంగాణ- గజ్వేల్

ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు రుణమాఫీ చేసి రైతులకు చాలా పెద్ద మేలు చేశారని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్షాలు పనికిమాలిన ఆరోపణను తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్క రైతు, ప్రతి ఒక్క వ్యక్తి తిప్పి కొట్టాలన్నారు. ఏ వ్యక్తి ఏ ప్రభుత్వం చేయలేని పని తెలంగాణలో పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అందరి మనలను పొందుతున్న రాష్ట్ర అధినేత తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ప్రతి ఒక్కరూ ఆశీర్వదించి కచ్చితంగా ముచ్చ టగా మూడవసారి ముఖ్యమం త్రిగా చేసి ప్రతిపక్షాలకు బుద్ధి చెప్పి కేసిఆర్ తప్ప ఎవరితో ఈ రాష్ట్ర పరిపాలన చేతకాదని నిరూపిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో గజ్వేల్ నుండి సీఎం కేసీఆర్ కు బాగా మెజార్టీతో గెలిపించి ఆయన రుణం తీర్చుకుందాం అని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు.

తల్లి పాలే బిడ్డకు సంపూర్ణ ఆహారం



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

తల్లి పాలే బిడ్డకు సంపూర్ణ ఆహారమని సర్పంచ్ అంజనేయులు అన్నారు. శుక్రవారం నారాయణరావు పేట మండల పరిధిలోని గుర్రాలగొంది గ్రామంలో అంగన్వాడీ సెంటర్ రెండులో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిశువుకు మొదటి ఆరు నెలలు వరకు కేవలం తల్లి పాలే బిడ్డకు సంపూర్ణ ఆహారం అని తల్లి తన బిడ్డకు ఇవ్వగలగే మొట్టమొదటి కానుక ఏమంటే గంటలోపే బిడ్డకు పాలు పట్టించడం ద్వారా మెదడు అభివృద్ధి కి తల్లి పాలు సహాయపడుతాయి అన్నారు. బిడ్డకు కావలసిన ఆహార పదార్థాలు విటమిన్ ఏ ఐరన్ ఎక్కువగా ఉండే పండ్లు, ముదురు ఆకుపచ్చ కూరగాయలు, మాంసం, చెపలు, గుండ్లు, పెరుగు ,ఎక్కువగా తల్లి తిసుకోవలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆకుల హరీష్, అంగన్వాడీ టిచర్లు అంజమ్మ, రేణుక, ఆశా వర్కర్, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు తెలంగాణ రాష్ట్రంలోని రైతులందరికీ లక్ష వరకు రుణమాఫీని చేస్తున్నందుకు శుక్రవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డు క్యాసారం లో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి రైతులు టిఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శీలసారం ప్రవీణ్, పిఎసిఎస్ డైరెక్టర్ కప్పపోచయ్య రెండోవార్డు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పొట్టి రవికుమార్, సీనియర్ నాయకులు వంటేరు మైపాల్ రెడ్డి, వంటేరు దయానంద రెడ్డి, కోటే స్వామి, వంటేరు కొండల్ రెడ్డి , పెద్దూరు బాల్ నరసయ్య, వంటేరు కృష్ణారెడ్డి,మధుసూదన్ రెడ్డి ,కృష్ణారెడ్డి, ఆంజనేయులు, నరసింహచారి, సాయిలు గౌడ్, సురేష్ ,స్వామి, యాదగిరి, కనకరాజు గౌడ్, దాసరి కిరణ్, కప్పమహేష్, దాసరి రాములు, తదితరులు పాల్గొన్నారు.

బిడ్డకు తల్లిపాలే శ్రేష్టం



నవతెలంగాణ-సిద్దిపేట

పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలే శ్రేష్ఠమని, ముర్రిపాలు పుట్టిన వెంటనే బిడ్డకు తాగించాలని 32వ వార్డు కౌన్సిలర్ బందారం శ్రీలత రాజు తల్లులకు సూచించారు. శుక్రవారం 32 వ వార్డులో అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలే ఉత్తమ ఆహారమని, తల్లిపాలకు మించిన ఔషధం లేదని అన్నారు. ఐ సి డి ఎస్ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికరమైన ఆహారాన్ని బాలింతలు, తల్లులు తీసుకోవాలని అన్నారు. ప్రతిరోజు కనీసం 8 నుంచి 10 సార్లు తల్లిపాలు ఇవ్వాలని, ఆరు మాసాల వరకు తల్లిపాలు తప్ప వేరేవి ఇవ్వద్దని, పాలు ఇచ్చే తల్లులు సీతల పానీయాలు లాంటివి తీసుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ జయ శ్రీ, ఏఎన్ఎం రేణుక, ఆశ వర్కర్ అరుణ, డాక్టర్ సయ్యద్ ముద్ద సిరు, తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక నూతన తహసీల్దార్‌గా జయంత్



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక మండల నూతన తహసీల్దార్‌గా జినుక జయంత్ బాధ్యతలు స్వీకరించారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి ఎమ్మార్వో గా పనిచేసిన జయంత్ బదిలీపై దుబ్బాకకు వచ్చారు. ఇంతకుముందు దుబ్బాక ఎంఆర్ఓగా పనిచేసిన ఎండి.సలీం మియా సిద్దిపేట రూరల్ మండలానికి బదిలీ అయ్యారు.

మద్దూరులో తల్లిపాల వారోత్సవాలు



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ పుష్పలత హాజరై తల్లులకు తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పిల్లలు పుట్టిన వెంటనే తల్లి ముర్రు పాలు తాగించాలని ఆమె తెలిపారు. పిల్లలకు పుట్టినప్పటి నుండి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే పట్టించాలని ఆమె కోరారు.ఆరు నెలల తర్వాత రెండు సంవత్సరాలకు అదనపు ఆహారం పాటు తల్లిపాలు ఇవ్వాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు బేజాడి యాకమ్మ, పబ్బతి దుర్గలత, బోయిని భాగ్యమ్మ, గజ్జల మౌనిక, ఆయాలు మేరీ, అనసూయ, రాజమణి, దివ్యతదితరులు పాల్గొన్నారు

సీజన్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఆయుర్వేద వైద్యాధికారి డా.దీపాజాళి



నవతెలంగాణ-మర్కుక్

సీజన్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఇటిక్యాల ఆయుర్వేద వైద్యాధికారి డా.దీపాజాళి సూచించారు. శుక్రవారం మండలంలోని వరదరాజుపూర్ గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ అప్పాల ప్రవీణ్ తో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తల గురించి వివరించి,అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో వేడి చేసి చల్లార్చిన నీళ్ళను త్రాగాలని,వేడి,వేడి ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి కావాలసిన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డా.సంజన రెడ్డి,ఆశావర్కర్లు,, తదితరులున్నారు.

రైతు బాంధవుడు సీఎం కేసీఆర్



నవతెలంగాణ -దుబ్బాక

సీఎం కేసీఆర్ రైతు బాంధవుడని, రైతుల మేలు కోరే రూ.1 లక్ష రుణమాఫీ ప్రకటించారని దుబ్బాక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ అన్నారు. శుక్రవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని ఏఎంసి కార్యాలయంలో చైర్ పర్సన్ జ్యోతి కృష్ణ, జడ్పిటిసి కడతాల రవీందర్ రెడ్డి,ఏఎంసీ డైరెక్టర్లతో కలిసి సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలభిషేకం చేశారు. డైరెక్టర్లు కొన్నేటి సుధాకర్, మహమ్మద్ ఖలీల్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు రొట్టె రాజమౌళి,కొత్త కిషన్ రెడ్డి పలువురున్నారు.

రైతు రుణమాఫీ పట్ల హర్షం



నవతెలంగాణ- దుబ్బాక

రైతులకు రూ.1 లక్ష వరకు రుణమాఫీ చేస్తానని సీఎం కేసీఆర్ ప్రకటించడం పట్ల 7,8,9 వార్డుల కౌన్సిలర్లు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం దుబ్బాక పురపాలిక పరిధి లోని ధర్మాజీపేట వార్డులో అంబేద్కర్ విగ్రహ కూడలి వద్ద సీఎం కేసీఆర్,జిల్లా మంత్రి హరీష్ రావు,మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి లతో కూడిన ఫ్లెక్సీ కి 7,8,9 వార్డుల కౌన్సిలర్లు దివిటి కనకయ్య, దుబ్బాక బాలకృష్ణ గౌడ్,బత్తుల స్వామి ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. అన్నదాతల బాంధవుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. కోఆప్షన్ సభ్యులు పెంటమ్మ,ఏఎంసీ డైరెక్టర్ కొన్నేటి సుధాకర్, బిఆర్ఎస్ నాయకులు మల్లేశం,పోసరిగల రాజు,విష్ణువర్ధన్ రెడ్డి,పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్దూరు దూల్మిట్ట వైన్ షాప్‌ల రిజర్వేషన్లు ఖరారు

నవతెలంగాణ-మద్దూరు

నూతన ఎక్సైజ్ పాలసీ 2023-25లో భాగంగా చేర్యాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మద్దూరు, దూల్మిట్ట నాలుగు వైన్స్ షాపులకు రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు ఎక్సైజ్ సీఐ మహేందర్ కుమార్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దూరు మండల కేంద్రంలో రెండు వైన్ షాపులకు జనరల్. దూల్మిట్ట ఒకటో నెంబర్ షాప్ కు జనరల్. దూల్మిట్ట రెండో నెంబర్ షాపుకు ఎస్సీ రిజర్వుడ్ అయినట్లు ఆయన తెలిపారు.ఆసక్తిగల వారు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు

కురుమ సంఘం సిద్దిపేట రూరల్ మండలం అధ్యక్షులుగా కంతుల రాజు



నవతెలంగాణ-సిద్దిపేట

కురుమ సంఘం సిద్దిపేట రూరల్ అధ్యక్షులుగా రాఘవపూర్ గ్రామానికి చెందిన కంతుల రాజు ఎన్నికయ్యారని కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జిందం రాజ మల్లయ్య తెలిపారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం జరిగిన కురుమ సంఘం జిల్లా సమావేశంలో సిద్దిపేట రూరల్ మండలం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఒగ్గు రాంబాబు, కార్యదర్శిగా కంతుల మల్లేశం, కోశాధికారిగా శ్రీకాంత్ ఎన్నికయ్యారు. వీరికి సంఘం జిల్లా అధ్యక్షుడు కోరె ఎల్లయ్య నియామక పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో సిద్దిపేట పట్టణ అధ్యక్షులు బైతి నారాయణ, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కోటగిరి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి కంతుల రమేష్, ఎల్లం, కరికే యాదగిరి, నర్సయ్య, స్వామి, మల్లేశం, శ్రీనివాస్, తిరుపతి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు-మన బడి పనుల నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం

నవతెలంగాణ-తొగుట



మన ఊరు-మన బడి లక్ష్యాన్ని అధికారుల నిర్లక్ష్యం వల్ల నాణ్యత ప్రమాణాలు గాలికి వదిలేస్తున్నారు. మండలంలోని వెంకట్రావు పేట మండల ప్రాథమిక పాఠశాలలో ఎస్ఎంసీ చైర్మన్ కంకణాల అర్చన ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేయడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ప్రభుత్వ లక్ష్యానికి విరుద్ధంగా అధికారులు నిర్మాణం చేస్తున్న పనులను చూసీ చూడనట్లు వ్యవహరించడం వల్ల పాఠశాలల అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదన్నారు. పాఠశాల విద్యుత్ ఫిట్టింగ్ కోసం రూ.83,241, తాగునీటి కోసం రూ.54,955, (మేజర్, మైనర్) పెద్ద, చిన్న మరమతుల కోసం రూ. 50,436,డైలాపైటెడ్ రూమ్స్ రూ.2,05,354 మొత్తం రూ.3,93,986 (అక్షరాల 3 లక్షల 93 వేల 986 రూపాయలు) నిధులు మంజూరయ్యాయని తెలిపారు. పాఠశాలను పరిశీలించిన క్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ, గ్రామ పెద్దలు స్లాబ్ ఊరవడం, కుంగిపోయిన వరండా, మిగతా పనులు చేయాలని పీఆర్ ఏఈ దృష్టికి తీసుకెళ్లామన్నారు. అలాగే ఎవరు పనులు చేసిన నాణ్యత తో పనులు చేయాలని పీఆర్ ఏఈ వారికి సూచించారన్నారు.నాణ్యత ప్రమాణాలు లేని యెడల ఎంబీలు చేయడం కుదరదని,పనుల నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని హెచ్చరించారు.ఏఈ చెప్పిన ప్రకారం పనుల చేయాలంటే మేము బయట తెలుసుకుంటే రూ.10 లక్షల వరకు వ్యయం అవుతుందని తెలి పారు. పనులు చేయడానికి ఎవరు ముందుకు రాలేదని,కొన్ని రోజుల తర్వాత ఒక వ్యక్తి నేను మీరు చెప్పిన పనులు నాణ్యత ప్రమాణాలతో చేస్తానని పాఠశాలకు వచ్చాడు.పూర్తి చేయవల సిన పనుల వివరాలు, మంజూరు అయిన నిధుల వివరాలు అతనికి తెలి యజేశామన్నారు. మీరు ఆలోచన చేసుకోవాలని అతనికి రెండు నెలల సమయం ఇచ్చామని చెప్పారు.అయినా సరే మీరు చెప్పిన విదంగా పనులు చేస్తానని పలుమార్లు వచ్చి పనులు చేస్తానని ఒప్పందం కుదుర్చుకున్నాడు. ప్రభుత్వం నుంచి మంజూరు అయిన నిధులు అడ్వాన్స్ గా ఇచ్చామన్నారు. సర్పంచ్, ఉప సర్పంచ్ వారించి పాఠశాల పనులు నాణ్యత చేయాలని మరో రూ.3 లక్షల వ్యయం ఎక్కువైన సరే మా గ్రామ పంచాయతీ నిధుల నుంచి ఇవ్వ డానికి సిద్ధం అని వారు చెప్పారని గుర్తు చేశారు. పాఠశాల తరగతి గదులలో అప్పటికే 60% విద్యుత్ పనులు పూర్తి చేశామని చెప్పారు. అయినా రూ.83,241 బిల్లు తీసుకున్నడన్నారు. .అనంతరం స్లాబు రిపేరు చేస్తుండగా వెళ్లి చూశామని, చిప్పింగ్,వాటర్ ప్రుపింగ్ లేకుండ పనులు చేస్తున్నారని, పనులు ఆపివేశామన్నారు. ఏఈ చెప్పిన ప్రకారం పనులు



చేస్తున్నానని కాంట్రాక్టర్ మాట మార్చాడు. స్లాబుపై సిమెంట్ నార్మల్‌గా పని చేశాడు. సర్పంచ్, ఉప సర్పంచ్, ప్రధానోపాధ్యా యులు,యెస్ఎంసీ చైర్మన్ ఈ పనులు నాణ్యతగా లేవని ఏఈ ని వివరణ కోరగా బాగానే చేస్తున్నా రని సమాధానం ఇచ్చాడు.పనులు సరిగా లేవని ఏఈ పిలిపించి అందరు ఏఈని నిలదీయడంతో కాంట్రాక్టర్‌కు భార్య,పిల్లలు లేరా ఆయన ఎలా బతుకుతాడు అంటూ మమ్ములను ఎదురు ప్రశ్నించాడు. కాంట్రాక్టర్ ఎలా బతుకుతాడాని తెలిసిన అధికారికి 100 మందికి పైగా ఉన్న విద్యార్థుల ప్రాణాలు పట్టవా ప్రశ్నించారు.వేరే పనుల కోసం కొంత అమౌంట్ కావాలని అన్నాడు. స్లాబు పని పూర్తి అయ్యాక పరిశీలిస్తే చేతితో తాకితే ఇసుక, సిమెంట్ లేచిపోతుందని ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. ఆయినా అధికారి ఎంబి పూర్తి చేసి కాంట్రాక్టర్ కు ఇచ్చాడు. అదే సమయంలో చిన్నపాటి వర్షం పడటంతో ఎప్పటి లాగే స్లాబు ఊర్వడం ఉరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పనిలో నాణ్య త లేని కార ణంగా పిల్లలకు ప్రమాదం పొంచి ఉండడంతో చెక్కుపై సంతకం చేయడం లేదని చెప్పారు. తన తప్పును కప్పిపుచ్చుకునేందుకు కాంట్రాక్టర్ బతిమలాడాడు, ప్రలోభా పెట్టేందుకు ప్రయత్నించాడన్నారు. అయిన సరే స్లాబు ఊర్వ కుండా చేసి డబ్బులు తీసుకొమ్మని చెప్పానన్నారు. తరువాత పై అధికారితో ఫోన్ చేయించడంతో తల్లి దండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి అందరం కలిసి పని నాణ్యతను పరిశీలించామన్నారు. నాసి రకమైన పనులు చేశాడు కనుక సంతకం చేయ వద్దని సమావేశంలో పాల్గొన్న వారు సూచించారని తెలిపారు. ఈ సమస్య పూర్తి చేయకుండానే మరో పనికి సంబంధించిన ఎంబి తీసురాగా ఇంకా ఎంబీలు ఏమైనా వస్తాయా అని కాంట్రాక్టర్‌ను ప్రశ్నించ గా ఇంకా ఏమిలేవన్నాడు. ఏఈని అడగగా ఇప్పటి వరకు వచ్చిన చెక్కులపై సంతకం పెట్టు మిగతావి నాకు తెలియదని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పాడు. పూర్తి వివరాలు,నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉంటేనే సంతకం పెడతానని తెగేసి చెప్పానన్నారు. ఎంఈఓ ఫోన్ చేసి ఏఈ



చెప్పిందే ఫైనల్ మీరు సంతకం చేయండని వత్తిడి చేశారు. అలాంటప్పుడు మా సంతకం దేనికి పను లు చేయకుండా నే డబ్బులు ఎంతైన తీసుకొండని సమాధానం చెప్పానన్నారు. హెచ్ఎం ఫోన్ చేసి డిఈ మాట్లాడదామని సిద్ధిపేట కు రమ్మని తెలిపా రు. సరేనని సిద్ధిపేట వెళ్లిన తర్వాత హెచ్ఎం ఫోన్ చేసి సార్ లేడు తర్వాత మాట్లాడుదామన్నారని చెప్పారు. మరో రెండు మార్లు డిప్యూటీ కలెక్టర్ తో మాట్లాడుదా మని చెప్పి, తీరా సిద్ధిపేటకు వెళ్లి న తరువాత మళ్ళీ క్యాన్సిల్ అయిందని ఇలా మభ్యపెట్టారని అన్నారు.పనులు సరిగలేవని చెక్కుపై సంతకం చేయలేదని అసలు విషయం తెలంగాణ ప్రభుత్వం యెస్ఎంసీ ప్రస్తుతం ఉన్న కమిటీలను నవంబర్ 31 వరకు పొడిగించిందని అన్నారు. కానీ పనుల నాణ్యత ప్రశ్నించి, నిధుల వివరాలు అడిగినందుకు తక్షణమే కమిటీని రద్దు చేసి నూతన కమిటీని ఎంపిక చేస్తున్నాట్లు నోటీసు జారీ ఏమిటని ప్రశ్నించారు.నిజాయితీగా పనులు చేయాలని అన్నందుకు కమిటీని మార్చి అప్పనంగా బిల్లులు కాజేయలని ప్రయత్నం చేస్తున్న అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఇలా చేస్తే ప్రభుత్వం అమలు చేయాలనుకున్నా మన ఊరు-మన బడి ఎంత వరకు ముందుకు సాగుతోందని ప్రభుత్వ లక్షానికి గండి కొట్టడం తప్ప మరోటి కాదని తెలిపారు.

సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల నూతన కమిటీ



నవ తెలంగాణ దౌల్తాబాద్

తెలంగాణ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు దౌల్తాబాద్ మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీకి అధ్యక్షులుగా అక్కం శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఉపాధ్యక్షులుగా గాడి రాజు, కేజీబీవీ నుంచి శిల్ప ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శి ముక్కెర పెంటయ్య, సహాయ కార్యదర్శిగా మనోహర్, దివ్య కమిటీ ప్రచార కార్యదర్శిగా ఉప్పరపల్లి నగేష్, కోశాధికారిగా ముత్యం గారి చంద్రమౌళి అదేవిధంగా కార్యవర్గ సభ్యులు కుమార్ రాజేశ్వరి అనిత మమత ఎన్నిక కావడం జరిగింది. గత 11 సంవత్సరాలుగా సమగ్ర శిక్ష అభియాన్‌లో కాంట్రాక్టు ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నాం, మా సేవలు గుర్తించి తెలంగాణ ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని, మినిమం టైమ్ స్కేల్ ప్రకటించాలని హెల్త్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ల మీద సమగ్ర శిక్ష కమిటీ పనిచేస్తుంది. రాష్ట్ర కార్యవర్గం ప్రకటించిన నిబంధన మేరకు ఈ కమిటీ పని చేయడం జరుగుతుంది.

రాహుల్‌కు ఊరట పట్ల హర్షం

నవతెలంగాణ-దౌల్తాబాద్:



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని సుప్రీమ్ కోర్టు ఊరట కల్పించడం పట్ల దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి వర్షం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వం పునరుద్ధరించాలన్నారు. సుప్రీం తీర్పు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజెపికి చెంప పెట్టని ఇకనైనా ప్రజాస్వామ్య పరిరక్షణ దిశగా బిజెపి అడుగు వేయాలని హితువు పలికారు. బిజెపి అవలంబిస్తున్న అప్రజాస్వామికమైన విధానాలకు చెంప పెట్టని మండిపడ్డారు.

నేటి గురుకుల టీచర్ల చలో హైదరాబాద్ మహాధర్నాను జయప్రదం చేయాలి

టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి

నవ తెలంగాణ-సిద్దిపేట

గురుకుల టీచర్లకు పారిటీ స్కేల్స్ ఇవ్వాలని, అన్ని సొసైటీలలో ఏకరూప పాలన అమలు చేయాలని, పి ఒ- 2018 కు అనుగుణంగా గ్రీవెన్స్ అన్నింటిని పరిష్కరించాలని, ఇతర సమస్యల పరిష్కారం కోసం నేటి గురుకుల టీచర్ల చలో హైదరాబాద్ మహాధర్నా ను జయప్రదం చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి ఉపాధ్యాయులను కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని, ఉపాధ్యాయులపై పనిభారం, మానసిక ఒత్తిడి తగ్గించాలని కోరారు. డిమాండ్ల పరిష్కారం కోసం టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో దశలవారి పోరాటంలో భాగంగా శనివారం హైదరాబాద్ లో మహా ధర్నా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ఆరు సొసైటీల ఆధ్వర్యంలో నడుస్తున్న గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి ఎం. కృష్ణ, జిల్లా కార్యదర్శి కె.కనకరాజు ,జిల్లా నాయకులు ఎన్. నిరంజన్ పాల్గొన్నారు.

త్రాగునీరు లేక గిరిజనుల ఇక్కట్లు

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండల పరిధిలోని తెల్లపలుకు తండాలో త్రాగునీరు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, మాకు బోరు మంజూరు చేయించాలని గిరిజనులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోరు మంజూరై మూడు నెలలు గడుస్తున్నా నాయకులు ఇంతవరకు బోరు వేయించలేదని అన్నారు. ఈ విషయమై సర్పంచ్ లక్ష్మీ వీరన్నను, కార్యదర్శిని అడిగితే టైం పడుతుందని అంటున్నారు. దీనిపై ఎమ్మెల్యే సతీష్ కుమార్ దృష్టి పెట్టి బోర్ వేయించి త్రాగునీరు అందించాలని వారు కోరుతున్నారు.



మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ కర్ణకంటి శ్రీశైలం చిన్న నాన్న కర్ణకంటి కనకయ్య కొద్దిరోజుల క్రితం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గవ్వ వంశీధర్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు, అనంతరం మృతి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గడిపే సుజిత్, వినయ్, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

